జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 10 నవంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 264 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఎన్ని ఉన్నా ఆరోగ్యం లేకపోతే
# వ్యర్థం

### శంకర ఐ కేర్ భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
### ఇంటి వద్దకే ప్రపంచస్థాయి వైద్యం అందించే 'సంజీవని' ప్రాజెక్టు ప్రకటన

- రాష్ట్రంలోని 5 కోట్ల మంది ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తామని వెల్లడి
- ఆరోగ్య రంగంలో ఏపీని ప్రపంచానికి రోల్ మోడల్‌గా నిలుపుతామని చంద్రబాబు ధీమా
- అనారోగ్యమే అసలైన పేదరికం అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి
- శంకర ఫౌండేషన్ సేవలను కొనియాడిన సీఎం.. 30 లక్షల మందికి ఉచిత సర్జరీలు
- ఆస్తులు, అంతస్తులు, కార్లు ఉన్నా ఆరోగ్యమే కీలకం: సీఎం చంద్రబాబు నాయుడు
- పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే తన లక్ష్యం
- రాష్ట్రంలో చిన్న పెద్దా అని తేడా లేకుండా అందరికీ వర్తించేలా 2, 50, 000 మందికి హెల్త్ ఇన్సూరెన్స్
- సంజీవని పథకం ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నాం



**గుంటూరు**

గుంటూరు జిల్లా పెదకాకాని వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'శంకర ఐ సూపర్ స్పెషాలిటీ కేంద్రాన్ని' ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవాళికి, ముఖ్యంగా పేదలకు శంకర ఐ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అద్భుతమని, అమోఘమని ప్రశంసించారు. అవసరమైన వారికి దృష్టిని ప్రసాదిస్తూ ఆ సంస్థ చేస్తున్న కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. స్వామీజీ సమక్షంలో ఈ సూపర్ స్పెషాలిటీ కేంద్రాన్ని ప్రారంభించటం తన అదృష్టంగా భావిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు తమిళనాడులో స్థాపించిన కంచి పీఠం.. ధర్మం, జ్ఞానం, సేవ అనే మూడు మూల సిద్ధాంతాలపై పనిచేస్తోందని ముఖ్యమంత్రి - మిగతా3లో










## 'ఒక్క ఛాన్స్' పొరపాటు వద్దు

- బీహార్ ఓటర్లకు నారా లోకేశ్ పిలుపు
- బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఎంతో అవసరమని వ్యాఖ్య
- ఏపీలో వైసీపీకి ఛాన్స్ ఇవ్వడంతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయని ఆరోపణ
- నితీశ్ కుమార్ పాలన కొనసాగాలని బీహార్ ప్రజలకు విజ్ఞప్తి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో బీహార్ పాత్ర కీలకమని వెల్లడి
- ఏపీలో జరిగిన దాన్ని దృష్టిలో ఉంచుకుని బిహార్ యువత మేల్కోవాలి

## ఫైరింగ్ అనుభవం ధ్యానంలా
# అనిపించింది



- నులకపేట ఫైరింగ్ రేంజ్‌లో తుపాకీ పట్టిన పవన్ కల్యాణ్... గురి అదిరింది!
- తాడేపల్లి సమీపంలోని పోలీస్ ఫైరింగ్ రేంజ్‌కు పవన్
- అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న డిప్యూటీ సీఎం
- తన గ్లాక్ 0.45 పిస్టల్‌తో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసిన పవన్
- తాను నేషనల్ రైఫిల్ అసోసియేషన్ సభ్యుడినని వెల్లడి
- చెన్నైలో మద్రాస్ రైఫిల్ క్లబ్ సభ్యుడిగా ఉన్న రోజులు గుర్తుచేసుకున్నారు


**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాడేపల్లి సమీపంలోని నులకపేట వద్ద ఉన్న రాష్ట్ర పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి, ఫైరింగ్ విధానాలు, ఆయుధాల వినియోగం గురించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన వ్యక్తిగత గ్లాక్ 0.45 పిస్టల్‌తో ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను పవన్ కళ్యాణ్ స్వయంగా పంచుకున్నారు. తాను జాతీయ రైఫిల్ అసోసియేషన్ సభ్యుడినని గుర్తుచేసుకున్నారు. "ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించాను. అక్కడ కొంతసేపు ప్రశాంతంగా నా గ్లాక్ 0.45 పిస్టల్‌తో కొన్ని రౌండ్లు ప్రాక్టీస్ చేశాను. ఆయుధాన్ని శుభ్రం చేశాను" అని తెలిపారు. ఈ అనుభవం - మిగతా3లో





## 'ఓటు చోరీ'ని కప్పిపుచ్చేందుకే
## సర్ నిర్వహించారు

- 'మరిన్ని రాష్ట్రాల్లో..' మళ్లీ 'బాంబు' పేల్చిన రాహుల్
- అలాగే ఇది ఓటు చోరీని సంస్థాగతీకరించడానికి చేసిన ఒక ప్రయత్నం
- హర్యానాలో మాదిరిగానే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ లలో కూడా 'ఓట్ల దొంగతనం'
- కొన్ని రోజుల క్రితం తాను హర్యానాలో ఒక ప్రజెంటేషన్ ఇచ్చా




## బీహార్ లో ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం

- నవంబర్ 11న రెండో దశ పోలింగ్, 14న ఫలితాల వెల్లడి
- తొలి దశలో విపక్షాలకు గట్టి షాక్ తగిలిందన్న ప్రధాని మోదీ
- విపక్షాల 'జంగిల్ రాజ్' పాలనపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు
- రాహుల్ గాంధీ పర్యటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎద్దేవా



## జపాన్‌లో భారీ భూకంపం...
# సునామీ హెచ్చరికలు జారీ

- జపాన్ ఈశాన్య తీరంలో 6.7 తీవ్రతతో భారీ భూకంపం
- ఇవాతె రాష్ట్రానికి సునామీ హెచ్చరికలు జారీ.. కొన్ని ప్రాంతాల్లో ఎగిసిన సునామీ అలలు
- తాత్కాలికంగా నిలిచిపోయిన బుల్లెట్ రైలు సర్వీసులు
- ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రధాని సూచన
- అణు విద్యుత్ కేంద్రానికి ఎలాంటి ప్రమాదం లేదని వెల్లడి

# ‘ఓటు చోరీ’ని కప్పిపుచ్చేందుకే సర్ నిర్వహించారు

భోపాల్: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ‘ఓటు చోరీ’ అంశాన్ని ఆయుధంగా చేసుకుని, బీజేపీపై దుమ్మెత్తిపోస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ నర్మదాపురంలోని పచ్‌మరి కొండ పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ‘ఓటు చోరీ’ని కప్పిపుచ్చేందుకే ‘స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) నిర్వహించారని, అలాగే ఇది ఓటు చోరీని సంస్థాగతీకరించడానికి చేసిన ఒక ప్రయత్నమని ఆరోపించారు.
విలేకరులతో రాహుల్ మాట్లాడుతూ..హర్యానాలో మాదిరిగానే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ లలో కూడా ‘ఓట్ల దొంగతనం’ జరిగిందని తాను బలంగా నమ్ముతున్నానని అన్నారు. కొన్ని రోజుల క్రితం తాను హర్యానాలో ఒక ప్రజెంటేషన్ ఇచ్చానని, అప్పుడు ఓటు దొంగతనం ఓలా జరుగుతోందో స్పష్టంగా వివరించానని అన్నారు. హరాన్యాలో 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని, ప్రతి ఎనిమిది ఓట్లలో ఒక కోటు చోరీ అయ్యిందని రాహుల్ ఆరోపించారు. ఈ డేటాను చూసిన తర్వాత మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా ఇదే జరిగిందని తాను నమ్ముతున్నానని అన్నారు.
తమ దగ్గర మరిన్ని ఆధారాలు ఉన్నాయని, వాటిని తాము క్రమంగా అందిస్తామని రాహుల్ పేర్కొన్నారు. తొలుత తన సమస్య ఓటు చోరీ అని, ఇప్పుడు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని అన్నారు. కాగా విలేకరులు రాహుల్‌ను ‘భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని వివరాలను వెల్లడిస్తారా?’ అని అడిగినప్పుడు ఆయన తమ దగ్గర చాలా భిన్నమైన సమాచారం,



వివరణాత్మక సమాచారం ఉందని, దానిని వెల్లడిస్తామని అన్నారు. ఇప్పటివరకూ కొంచెమే వెల్లడించామన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంపై దాడి జరుగుతోందని, మోదీ, అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌ల ఉమ్మడి భాగస్వామ్యంతో ఇదంతా జరుగుతున్నదని రాహుల్ ఆరోపించారు. దీని కారణంగా భారతమాతకు హాని జరుగుతోందని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు.

# కప్పుడు అమెరికా నిర్బంధ కేంద్రంలో.. నేడు దేశాధ్యక్షుడిగా వైట్‌హౌస్‌కు

ఇంటర్నెట్ డెస్క్: దాదాపు రెండు దశాబ్దాల క్రితం అమెరికా నిర్బంధ కేంద్రంలో ఉన్న ఓ వ్యక్తి.. నేడు ఓ దేశాధ్యక్షుడి హెూదాలో అగ్రరాజ్యంలో పర్యటిస్తున్నారు. ఆయనే సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్-షరా 1946లో స్వాతంత్ర్యం అనంతరం వాషింగ్టన్‌ను సందర్శించిన మొదటి సిరియా అధ్యక్షుడు కూడా ఆయనే కావడం గమనార్హం. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ఆయన సమావేశం కానున్నారు. ఈ ఏడాది మే నెలలో సౌదీ అరేబియా వేదికగా ఇరునేతలు ఓసారి భేటీ అయ్యారు. అబు మహ్మద్ అల్ జులానీగానూ పేరున్న అహ్మద్ అల్-షరా.. 2003లో ఇరాక్‌పై అమెరికా దండయాత్రకు కొంతకాలం ముందు అక్కడ అల్-ఖైదాలో చేరారు. ఇరాకీ తిరుగుబాటులో పాల్గొన్నారు. దీంతో అమెరికన్ దళాలు ఆయన్ను 2006-11 మధ్యకాలంలో నిర్బంధ కేంద్రంలో ఉంచాయి. అనంతరం సిరియా చేరుకొని అల్-ఖైదా అనుబంధంగా.. ‘అల్ నుస్రా ఫ్రంట్’ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న ఇడ్లిబ్ లాంటి ప్రాంతాల్లో బలీయమైన శక్తిగా ఎదిగారు. అనంతరం క్రమంగా అల్-ఖైదాకు దూరం జరిగారు. వేలాది మంది తిరుగుబాటుదారులతో కలిసి 2017 ప్రారంభంలో ‘హయాత్ తహరీర్ అల్-షమ్’(హెచ్‌టీఎస్)ను స్థాపించారు. గత ఏడాది డిసెంబరులో ఆయన నాయకత్వంలోని తిరుగుబాటు దళాలు సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ సర్కారును గద్దెదించాయి. అల్-షరా పర్యటన సందర్భంగా.. ఇస్లామిక్ స్టేట్ గ్రూప్‌నకు వ్యతిరేకంగా అమెరికా నేతృత్వంలోని



సంకీర్ణంలో సిరియా అధికారికంగా చేరుతుందని అంతా భావిస్తున్నారు. గతంలో తమ దేశంపై విధించిన ఆంక్షలను, ముఖ్యంగా సీజర్ యాక్ట్‌ను ఎత్తేసేలా అల్-షరా ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడి ఆదేశాల మేరకు సీజర్ యాక్ట్‌పై ఇప్పటికే తాత్కాలికంగా బ్రేక్ పడినప్పటికీ.. శాశ్వత రద్దు కోసం కాంగ్రెస్ ఆమోదం తప్పనిసరి. ఇటీవల ఐరాస భద్రతా మండలి అల్-షరా, ఆయన మంత్రిపై ఆంక్షలు తొలగించేందుకు ముందుకొచ్చింది. అగ్రరాజ్యం సైతం వారిని ఉగ్రవాదుల జాబితా నుంచి తొలగించింది.

# మరి గతంలో ఆరెస్సెస్‌ను ఎలా నిషేధించారు?

## విపక్షాలను ప్రశ్నించిన మోహన్ భాగవత్

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను బ్యాన్ చేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్ స్పందించారు. ఆరెస్సెస్ సంస్థను ఇప్పటి వరకు అధికారికంగా ఎందుకు రిజిస్టర్ చేయలేదని ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ..హిందూ ధర్మం కూడా ఎక్కడా నమోదు చేసుకో లేదని.. అదే విధంగా తాము కూడా ప్రత్యేకంగా రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఆరెస్సెస్‌ను గుర్తింపు లేని సంస్థగా పేర్కొంటున్నాయని.. అలాంటప్పుడు గుర్తింపే లేని సంస్థను గతంలో మూడు సార్లు ఎలా బ్యాన్ చేశారని ప్రశ్నించారు. తమ సంస్థ గుర్తింపు పొందిందనడానికి ఇంతకన్నా ఆధారాలు ఏముంటాయని మోహన్ భాగవత్ నిలదీశారు. 1925లో ఆరెస్సెస్‌ను స్థాపించినట్లుగా నాటి బ్రిటిష్ ప్రభుత్వంతో అధికారికంగా నమోదు చేయించాలా




అని ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఆరెస్సెస్‌ను అధికారికంగా నమోదు చేసుకోవడాన్ని భారత ప్రభుత్వం తప్పనిసరి చేయలేదన్నారు. ఆదాయపు పన్ను శాఖ, కోర్టులు ఆరెస్సెస్‌ను వ్యక్తుల సంఘంగా గుర్తించాయని.. దానిలో భాగంగానే దానిని పన్నుల నుంచి మినహాయించాయన్నారు.

### వృద్ధిపథంలో దూసుకుపోతున్నాం

కర్ణాటకలో ఆరెస్సెస్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు ప్రియాంక్ ఖర్గే రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లేఖ రాశారు. అందులో ఆయన ఆరెస్సెస్‌ను గుర్తింపు లేని సంస్థగా పేర్కొన్నారు. ప్రభుత్వ మైదానాలు, ఉద్యానవనాలు, పాఠశాలల ఆవరణలు, క్రీడా మందిరాలు తదితరాల్లో ఆరెస్సెస్ కార్యకలాపాలను బ్యాన్ చేయాలని కోరారు. మరోవైపు దేశంలో ఎక్కువగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తడానికి భాజపా-ఆరెస్సెస్ కారణమని ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. అందువల్ల ఆ సంస్థను నిషేధించాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు.

# జపాన్‌లో భారీ భూకంపం... సునామీ హెచ్చరికలు జారీ

జపాన్‌లో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. దేశ ఈశాన్య ప్రాంతంలోని పసిఫిక్ మహాసముద్రంలో రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూమి కంపించడంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ భూకంపం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, బుల్లెట్ రైలు సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. జపాన్ వాతావరణ సంస్థ (%జీహీూ%) వెల్లడించిన వివరాల ప్రకారం, స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5:03 గంటలకు సంరికు తీరానికి సమీపంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కారణంగా ఇవాతె రాష్ట్ర తీరాన్నిమీటరు ఎత్తు వరకు సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఒఫునాటోలో 10 సెంటీమీటర్ల ఎత్తున, మియాకోలో ఓ మోస్తరు అలలు తీరాన్ని తాకినట్లు అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన తొహెూకు షింకన్‌సెన్ బుల్లెట్ రైలు సర్వీసులను కొద్దిసేపటికే పునరుద్ధరించినట్లు ఆపరేటర్ జేఆర్ ఈస్ట్ ప్రకటించింది. ఈ ఘటనపై జపాన్ ప్రధాని సనాయె తకైచి ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. “సునామీ హెచ్చరిక జారీ చేయబడింది, కాబట్టి దయచేసి వెంటనే తీరం నుంచి దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి. ఊహించిన దాని కంటే పెద్ద సునామీ రావచ్చు, కాబట్టి తదుపరి సమాచారం కోసం అప్రమత్తంగా ఉండండి. భూకంపం తర్వాత కూడా ప్రకంపనలు వచ్చే అవకాశం ఉంది” అని ఆమె ప్రజలను హెచ్చరించారు. మియాగి రాష్ట్రంలోని ఒనగావా అణు విద్యుత్ కేంద్రంలో ఎలాంటి నష్టం నమోదు కాలేదని, ప్లాంట్‌కు ఎటువంటి ప్రమాదం లేదని తొహెూకు ఎలక్ట్రిక్ పవర్ సంస్థ స్పష్టం చేసింది. అయితే, రానున్న కొద్ది రోజుల్లో



ఇదే తీవ్రతతో లేదా అంతకంటే శక్తివంతమైన భూకంపాలు సంభవించే ప్రమాదం ఉందని, సునామీ హెచ్చరికలున్న ప్రాంతాల్లో ప్రజలు సముద్ర తీరానికి వెళ్లవద్దని వాతావరణ సంస్థ అధికారి ఒకరు మీడియా సమావేశంలో సూచించారు.

## బీహార్ లో ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం





దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. అధికార, విపక్షాల మధ్య మాటల తూటాలు పేలిన సుదీర్ఘ ప్రచారానికి శనివారంతో ముగింపు పలికారు. ఇప్పటికే నవంబర్ 6న జరిగిన తొలి దశ పోలింగ్‌లో రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో 65.08 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక నవంబర్ 11న 122 స్థానాలకు రెండో దశ పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.
బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. తొలి విడతలో 121 స్థానాలకు పోలింగ్ జరిగింది.
రెండో విడత ప్రచారానికి చివరి రోజైన ఆదివారం రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విపక్షాల ‘జంగిల్ రాజ్’ పాలనను గుర్తుచేస్తూ, దేశంలోకి చొరబాటుదారులను ఏరివేస్తామని హామీ ఇచ్చారు. తొలి దశ పోలింగ్‌లోనే ప్రజలు విపక్ష ‘ఇండియా’ కూటమికి 65 వోల్టుల షాక్ ఇచ్చారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బీహార్‌లో ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి తాను మళ్లీ వస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, ఎన్డీఏ కూటమి విజయంపై చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొట్టిపారేశారు. వారి వాదనల్లో ఎలాంటి పస లేదని తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా, ఓటర్ల జాబితాలో అవకతవకలకు ఎన్నికల కమిషన్ సహకరిస్తోందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఇది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇక, బిహార్‌లో ప్రచారం ముగిసిన మరుసటి రోజే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీజేపీ పాలిత రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో పర్యటించడం విమర్శలకు దారితీసింది. బిహార్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ విషయంపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ ‘పిక్నిక్’లో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. కీలకమైన సమయంలో బిహార్‌కు దూరంగా ఉండటమంటే విపక్షాలు ఓటమిని అంగీకరించినట్లేనని ఆయన విమర్శించారు.

## 2025లో అత్యధికమంది వాడుతున్న కామన్ పాస్‌వర్డ్స్ ఇవే..




సైబర్ మోసాలు, హ్యాకింగ్ ముప్పు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ బలమైన పాస్‌వర్డ్‌లు పెట్టుకోవాలని ఐటీ నిపుణులు, పోలీసులు నిత్యం ప్రజలకు సూచిస్తూనే ఉన్నారు. అయినా యూజర్లలో పెద్దగా మార్పు కనిపించడం లేదు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎన్నిసార్లు హెచ్చరించినప్పటికీ చాలామంది ఇంటర్నెట్ యూజర్లు పాస్‌వర్డ్‌ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తాజాగా ఓ అధ్యయనం ద్వారా వెల్లడైంది. ఇప్పటికీ ఎక్కువ మంది వినియోగిస్తున్న పాస్‌వర్డ్‌గా ‘123456’ మరోసారి టాప్‌లో నిలిచింది. ఈ ఏడాదిలో రియల్ డేటా ఉల్లంఘనల నుంచి 2 బిలియన్లకు పైగా లీక్ అయిన పాస్‌వర్డ్‌లను కంపారిటెక్ పోర్టల్ విశ్లేషించింది.

## ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు కార్యదర్శిగా గణేశ్వరన్ పొట్టి





తిరువనంతపురం: దక్షిణ భారతదేశంలోని సుమారు 1200 దేవాలయాల నిర్వహణను చూసుకునే స్వయంప్రతిపత్తి సంస్థ ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు కార్యదర్శిగా పి ఎన్ గణేశ్వరన్ పొట్టి నియమితులయ్యారు. ఆయన స్వస్థలం కుట్టనాడ్‌లోని అలప్పుజలోని కొడుప్పున్న. గణేశ్వరన్ పొట్టి గతంలో దేవస్వం డిప్యూటీ కమిషనర్ (ఇన్‌స్పెక్షన్), దేవస్వం డిప్యూటీ కమిషనర్ (హైకోర్టు ఆడిట్), అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అలువా దేవస్వం, దేవస్వం విజిలెన్స్ ఆఫీసర్ పదవులను నిర్వహించారు. గణేశ్వరన్ పొట్టి వృక్షశాస్త్రంలో పట్టభద్రులు. శబరిమల బంగారం దోపిడీకి సంబంధించిన వివాదాల నడుమ ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డులో కీలకమైన నిర్ణయాలు, నియామకాలు జరిగాయి. బోర్డు కార్యదర్శిగా తాజాగా పి ఎన్ గణేశ్వరన్ పొట్టి నియమితులయ్యారు. అలాగే దేవస్వం బోర్డు అధ్యక్షుడు పి ఎస్ ప్రశాంత్ పదవీకాలాన్ని మరో సంవత్సరం పొడిగించాలని సీపీఎం సెక్రటేరియట్ సమావేశం నిర్ణయించింది.

## కానిస్టేబుల్ మొబైల్ నుంచి.. హైకోర్టు న్యాయమూర్తికి బెదిరింపు మెయిల్ పంపిన ఖైదీ



లక్నో: జైలులో ఉన్న ఖైదీ హైకోర్టు న్యాయమూర్తికి బెదిరింపు మెయిల్ పంపాడు. ఆయనను చంపుతానని బెదిరించాడు. పోలీస్ కానిస్టేబుల్ మొబైల్ నుంచి ఈ మెయిల్ పంపాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ ఖైదీతోపాటు కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేశారు. అనుభవ్ మిట్టల్ అనే వ్యక్తి నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా సుమారు ఏడు లక్షల మంది పెట్టుబడిదారులను రూ.3,700 కోట్ల మేర మోసగించాడు. ఈ కుంభకోణానికి సంబంధించి ఇప్పటికే 324 క్రిమినల్ కేసులు అతడిపై నమోదయ్యాయి. 2017లో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ అనుభవ్ మిట్టల్‌ను అరెస్ట్ చేసింది. సహ నిందితులైన భార్య ఆయూషి, తండ్రి సునీల్ మిట్టల్ కూడా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. కాగా, లక్నో జైలులో ఉన్న అనుభవ్ మిట్టల్, మరో ఖైదీ ఆనందేశ్వర్ అగ్రహారి మధ్య శత్రుత్వం ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పుడు కేసులో అతడ్ని ఇరికేందుకు కుట్ర పన్నాడు. నవంబర్ 4న విచారణ కోసం అనుభవ్‌ను కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్కార్ట్‌గా పోలీస్ కానిస్టేబుల్ అజయ్ కుమార్ ఉన్నాడు. మరోవైపు తన కేసు స్థితిని తెలుసుకునే నెపంతో ఆ కానిస్టేబుల్ మొబైల్ ఫోన్‌ను అనుభవ్ తీసుకున్నాడు. శత్రుత్వం ఉన్న తోటి ఖైదీ ఆనందేశ్వర్ పేరుతో నకిలీ ఈ మెయిల్ ఐడీ క్రియేట్ చేశాడు. హత్య చేయబోతున్నట్లు అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి బెదిరింపు మెయిల్ పంపాడు. మరునాడు ఆ మెయిల్ సెండ్ అయ్యేలా టైమ్ సెట్ చేశాడు. కాగా, నవంబర్ 5న హైకోర్టు న్యాయమూర్తికి అందిన బెదిరింపు మెయిల్‌పై పోలీసులు దర్యాప్తు చేశారు. పోలీస్ కానిస్టేబుల్ అజయ్ కుమార్ మొబైల్ నుంచి బెదిరింపు మెయిల్ వచ్చినట్లు సైబర్ సెల్, క్రైమ్ బ్రాంచ్ పోలీసులు తెలుసుకున్నారు. ఆ పోలీస్‌ను ప్రశ్నించగా జరిగిన సంగతి చెప్పాడు. ఈ నేపథ్యంలో అనుభవ్ మిట్టల్‌తోపాటు కానిస్టేబుల్ అజయ్ కుమార్‌పై పలు సెక్షన్ల కింద నవంబర్ 7న కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# యాక్టివ్ పాలిటిక్స్‌లో ధర్మాన



**శ్రీకాకుళం :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు యాక్టివ్ అయ్యారు. అయితే ఆయన ఓటమి నుంచి చేరుకోవడానికి ఏడాదికి పైగా పట్టింది. అయితే ఒకే ఒక షరతుతో ఆయన పార్టీలో యాక్టివ్ అయినట్లు ప్రచారం నడుస్తోంది. సుదీర్ఘకాలం ఉమ్మడి ఏపీలో రాజకీయాలు చేశారు ధర్మాన ప్రసాదరావు. అయితే గత ఎన్నికల్లో ఒక సామాన్య సర్పంచి చేతిలో ఓడిపోయారు. అది మొదలు తీవ్ర నైరాస్యంలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు ఉన్నఫళంగా యాక్టివ్ అయ్యారు. దీంతో రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆది నుంచి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆయన భిన్న వైఖరి అనుసరిస్తూ వచ్చారు. ఒకానొక దశలో పార్టీకి దూరమవుతారని ప్రచారం నడిచింది. కానీ కూటమిలో ఆప్షన్ లేకపోవడంతోనే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారని తెలుస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలోనే ఏకధాటిగా 12 సంవత్సరాలపాటు మంత్రిగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు పైగా రెవెన్యూ లాంటి కీలక శాఖ బాధ్యతలను చూశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సమయంలో కాంగ్రెస్ మంత్రిగా ఉండేవారు. జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే 2014 లో గత్యంతరం లేని స్థితిలో ఆయన జగన్ చెంతకు వెళ్లారు. అయినా ఓటమి పలకరించింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న వేవ్ దృష్ట్యా చాలా యాక్టివ్ గా పని చేశారు. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో తనకు మంత్రి పదవి ఖాయమని అంచనా వేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. సోదరుడు కృష్ణదాస్కు ఇవ్వడంతో తీవ్ర మనస్థాపంతో మూడేళ్లపాటు గడిపారు. దీంతో విస్తరణలో ధర్మాన ప్రసాదరావు కు ఛాన్స్ ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే జగన్ విషయంలో విభిన్న వైఖరితో ఉన్న ధర్మాన మంత్రిగా తన మార్కు చూపించుకోలేకపోయారు. 2024 ఎన్నికల్లో ఓడిపోయేసరికి జగన్ నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు రాలేదు కూడా. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయ్యారు ధర్మాన ప్రసాదరావు. అయితే ఈ యాక్టివ్ వెనుక కుమారుడు రామ్ మనోహర్ నాయుడు భవితవ్యం ఉన్నట్లు తెలుతోంది. 2024 ఎన్నికల్లోనే తన కుమారుడికి టిక్కెట్ ఇవ్వాలని కోరారు ధర్మాన ప్రసాదరావు. అందుకు జగన్ అంగీకరించలేదు. ఎన్నికల్లో ఓడిపోవడంతో శ్రీకాకుళం నియోజకవర్గంలో వైసిపి గెలుపు కష్టం అన్న ఆలోచనకు వచ్చారు. పార్టీ ఆవిర్భవించి మూడుసార్లు ఎన్నికలు జరిగితే ఒకసారి మాత్రమే గెలిచింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. 2024 ఎన్నికల్లో రికార్డు స్థాయిలో టిడిపి అభ్యర్థి 52,000 ఓట్ల తేడాతో గెలిచారు. అంటే ఏ స్థాయిలో ఇక్కడ తెలుగుదేశం అనుకూల వాతావరణం ఉందో గ్రహించారు ధర్మాన ప్రసాదరావు. అందుకే టిడిపి తో పాటు కూటమి పార్టీలో చేరేందుకు ప్రయత్నించారు. అది వర్కౌట్ కాకపోవడంతో వైసీపీలో కొనసాగుతున్నట్లు విశ్లేషణలు ఉన్నాయి. అయితే ధర్మాన ప్రసాదరావు విషయంలో పార్టీ హైకమాండ్ అల్టిమేట్ జారీ చేసినట్లు తెలుస్తోంది. పార్టీలో కొనసాగుతారా? లేదా? లేకుంటే ప్రత్యామ్నాయం చూసుకోమంటారా? అని గట్టిగానే కోరినట్లు తెలుస్తోంది. అప్పుడే ధర్మాన ప్రసాదరావు ఒక షరతు పెట్టినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు రామ్ మనోహర్ నాయుడు కు టికెట్ ఇస్తే పార్టీలో యాక్టివ్ అవుతానని ధర్మాన ప్రసాదరావు చెప్పినట్లు తెలుస్తోంది. అధినేత జగన్మోహన్ రెడ్డి అంగీకరించడంతోనే ధర్మాన యాక్టివ్ అయినట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# నోరెత్తితే నోటీస్ పంపించడమే కూటమి పాలన

**అనంతపురం:** నోరెత్తితో నోటీస్ పంపడం, ప్రశ్నిస్తే జైల్లో పెట్టడం, నచ్చకపోతే పోలీసులతో కొట్టించడం.. పోలీసులను అడ్డం పెట్టుకుని కూటమి నాయకులు రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ప్రభుత్వం ఐదేళ్ల పాటు కొనసాగడం కష్టమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని.. కానీ 15 ఏళ్ల పాటు మేమే అధికారంలో ఉంటామని చెప్పుకునే చంద్రబాబు, పవన్.. పదే పదే ప్రజలను మోసం చేయడం సాధ్యం కాదనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో సంపద ఆవిరైపోయిందని, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని కాగ్ చెప్పిన మాటలనే ఏడాదిగా వైయస్సార్సీపీ చెబుతూ వస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నెలనెలా రూ. 10 వేల కోట్లు అప్పులు చేస్తున్నారని, ఆ డబ్బంతా ఏమైందో చెప్పాలని సాకె శైలజానాథ్ డిమాండ్ చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..



**ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగడం కష్టమే:**

గొప్పగా ఉన్నామని, అద్భుతంగా పాలన చేస్తున్నామని చంద్రబాబు ఎన్ని గొప్పలు చెప్పుకుంటున్నా కూటమి ప్రభుత్వ లోపాలు, పాలనా వైఫల్యాలు నిత్యం బయటపడుతూనే ఉన్నాయి. వాటి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్‌ని రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదు. ఏడాదిన్నర పాలన చూసిన తర్వాత ఈ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగడం కష్టమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారు. అందుకే మరో పదిహేనేళ్లు మేమే అధికారంలో ఉంటామని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు ప్రచారం చేసుకుని ఆత్మ సంతృప్తి పొందుతున్నారు. ప్రభుత్వంపై నున్న వ్యతిరేకత కప్పిపుచ్చుకునేందుకు కూటమి నాయకులు చేయని ప్రయత్నం, తొక్కని అడ్డదారులు లేవు. పోలీస్ వ్యవస్థను విచ్చలవిడిగా వాడుకుని ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేవారిని, అన్యాయాలను ప్రశ్నించే వారి మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారు.

**కాదేదీ కేసుకు అనర్హం అన్నట్టుంది:**

కాదేదీ కేసులకు అనర్హం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కర్నూలు బస్సు ప్రమాదానికి వేళాపాలా లేకుండా నడుస్తున్న బెల్ట్ షాపులు, వాటిలో ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్న నకిలీ మద్యమే కారణమై ఉండొచ్చన్న అనుమానం ప్రజల్లో ఉంది. దానిపై ప్రభుత్వం విచారణ జరిపి నిజానిజాలు నిగ్గుతేల్చాలని డిమాండ్ చేస్తే 27 మందిపై అక్రమ కేసులు పెట్టారు. ఇదే కేసులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీడియా వ్యవహారాలు చూసే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరికి కూడా నోటీసులిచ్చారు. నోరెత్తితే నోటీస్ పంపిస్తాం అన్నట్టుగా కూటమి పాలన సాగుతోంది. తండ్రి అంత్యక్రియలకు వచ్చిన ఎన్నారై భాస్కర్ రెడ్డిని పోలీసులే అత్యంత పాశవికంగా కొట్టడమే కాకుండా అతడిపైనా కేసులు పెట్టారు. నకిలీ మద్యం గురించి ప్రశ్నిస్తుంటే కొంతమంది పోలీసులు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదు? నకిలీ మద్యం వ్యవహారంలో కీలక సూత్రధారులంతా టీడీపీ నాయకులేనని తేలిన తర్వాత కూడా ఇప్పటివరకు ఏ ఒక్కర్నీ అరెస్ట్ చేసిన పాపానపోలేదు. అద్దేపల్లి జనార్దన్ రావును మేనేజ్ చేసి ఆఫ్రికా నుంచి పిలిపించి జైలుకు పంపారు. ఆయన నుంచి తప్పుడు వాంగ్మూలం తీసుకుని మాజీ మంత్రి జోగి రమేశ్‌ను అరెస్ట్ చేశారు.

ప్రభుత్వానికి ఏ కష్టం వచ్చినా, టీడీపీ నాయకులు ఏ కేసులో ఇరుక్కున్నా దాన్ని డైవర్ట్ చేయడానికి వైయస్సార్సీపీ నాయకుల మీద తప్పుడు కేసులు బనాయించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ సీబీఐ విచారణకి డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు? నకిలీ మద్యం తయారీలో తన పాత్ర లేదని కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రమాణం చేసినా, సీబీఐ విచారణ కోరుతూ హైకోర్టును ఆశ్రయించినా మరుసటి రోజునే జోగి రమేశ్‌ను అరెస్ట్ చేశారంటే నిజాలు బయటకు రావడం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదని అర్థమైపోయింది. సీబీఐ విచారణలో నిజాలు బయటకొస్తే తెలుగుదేశం నాయకులు జైలుకెళ్లాల్సి ఉంటుందని, తీగలాగితే పెద్ద తలకాయల గుట్టు బయటకొస్తుందని భయపడిపోతున్నారు. అందుకే చంద్రబాబు తన ఆదేశాల ప్రకారం నడిచే సిట్ పేరుతో కేసును నీరుగార్చేస్తున్నాడు.

**గాడితప్పిన శాంతిభద్రతలు:**

మొంథా తుపాన్‌తో పంటలు తీవ్రంగా నష్టపోయి రైతులు అల్లాడుతుంటే చంద్రబాబు లండన్ వెళ్లిపోయాడు. మంత్రి నారా లోకేశ్ క్రికెట్ చూడటానికి ముంబై వెళ్లిపోయాడు. దీనిపైనా ప్రశ్నించకూడదు. సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెడుతుంటే కోర్టులు పోలీసులకు మొట్టికాయలు వేస్తుండటంతో చివరికి పోలీసులు దిగజారిపోయి గంజాయి కేసులు పెడుతున్నారు.

బాధితులకు అండగా నిలబడాల్సిన పోలీసులే బాధితులను వేధింపులకు గురిచేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. మహిళలకు, చిన్నారులకు రక్షణ లేదు. దోపిడీలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు ఎక్కువైపోయాయి. కానీ నేరస్తులకు శిక్షలు పడటం లేదు. ఏడుగుర్రాలపల్లెలో 14 ఏళ్ల బాలికపై ఏడాదిపాటు 16 మంది అత్యాచారం చేస్తే చర్యలుండవు. బాధితుల తరపున ప్రశ్నిస్తే వైయస్సార్సీపీ నాయకుల మీద తప్పుడు కేసులు మాత్రం పెడుతున్నారు.

**అప్పులు తెచ్చుకోవడమే సంపద సృష్టి అన్నట్టుంది:**

రాష్ట్రంలో చంద్రబాబు నియంత పాలన సాగిస్తున్నాడు. అడుగడుగునా మోసం, అబద్ధాలు,అప్పులు తప్ప ఏడాదిన్నర పాలన చూస్తే అభివృద్ధి ఆనవాళ్లు ఎక్కడా కనిపించడం లేదు. సంపద సృష్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనో రూ.2.27 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆరు నెలల్లో రూ.4570 కోట్లు బడ్జెట్ వ్యయం తక్కువ చేశారు. ప్రభుత్వ ఆదాయం 8.4 శాతం తగ్గిపోయింది. గతేడాదితో పోల్చితే రూ. 7900 కోట్ల ఆదాయం తగ్గింది. అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం 5.5 శాతం తగ్గిపోయింది. జీఎస్టీ ఆదాయం పడిపోయింది.

అప్పులు తెచ్చుకోవడమే సంపద సృష్టి అన్నట్టుగా ఉంది. రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ప్రజల వద్ద ఉన్న సంపద ఆవిరైపోయింది. చంద్రబాబు ఎప్పుడొచ్చినా ప్రజల ఆస్తులు తగ్గిపోతాయి. రాష్ట్రం అప్పులు పెరిగిపోతాయి. సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు. అప్పులు తెచ్చుకోవడం ఆపడం లేదు. అయినా నెలనెలా తెస్తున్న రూ.10 వేల కోట్ల అప్పులు ఏమైపోతున్నాయో తెలియడం లేదు. ఏపీ అప్పులపై వాస్తవాలు చెప్పిన కాగ్ పైన కూడా చంద్రబాబు కేసు పెడతారా? వైఎస్ జగన్ తీసుకొచ్చిన అదానీ డేటా సెంటర్‌కి పేరు మార్చి గూగుల్ సెంటర్ పేరుతో తండ్రీ కొడుకులు మార్కెటింగ్ చేసుకున్నారు. 25 వేల ఉద్యోగాలిచ్చేలా అదానీతో నాడు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ఒప్పందం చేసుకుంటే, గూగుల్ డేటా సెంటర్‌తో వచ్చే ప్రత్యక్ష ఉద్యోగాల గురించి మాత్రం వాస్తవాలు చెప్పలేకపోతున్నాడు. ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేసే దుర్మార్గ ఆలోచన చేశాడు చంద్రబాబు. పదే పదే ప్రజలను మోసం చేయడం సాధ్యంకాదని ఇప్పటికైనా గుర్తుంచుకుంటే మంచిది. రాజ్యాంగబద్దంగా పాలన సాగించాలి. లేదంటే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరిస్తున్నా..

## కొలికపూడి తగ్గట్లే...

**విజయవాడ :** తెలుగుదేశంపార్టీలో ఇటీవల విభేదాలు వీధిన పడుతున్నాయి. వాటిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది నాయకత్వం. నిన్ననే టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుటకు వచ్చారు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. కొద్ది రోజుల కిందట ఈ ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడిచిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ నేపథ్యంలో టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారు. వేర్వేరుగా హాజరై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే ఇది జరిగిన తరువాత కూడా ఓ పరిణామం టిడిపి నాయకత్వానికి షాక్ ఇచ్చింది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఓ కార్యక్రమంలో ఎంపీ కేసినేని చిన్నిని విస్మరించడం వివాదం కొనసాగుతుందే తప్ప.. ఫుల్ స్టాప్ పడలేదని అర్థం అవుతుంది.విజయవాడ ( ఎంపీగా గెలిచారు కేసినేని చిన్ని. అదే సమయంలో తిరువూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు కొలికపుడి శ్రీనివాసరావు. టిడిపిలో నెలకొన్న పరిణామాలతో ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు కేసినేని నాని. ఆయనకు ప్రత్యామ్నాయంగా ఆయన సోదరుడు చిన్నిని ప్రోత్సహించింది టిడిపి నాయకత్వం. నాని వైసీపీలో చేరి ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగారు. చిన్ని టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. తన పార్లమెంట్ స్థానం పరిధిలోని తిరువూరు టిక్కెట్టును కొలికపూడి శ్రీనివాసరావుకు ఇవ్వాలని సిఫారసు చేశారు. ఇద్దరూ గెలిచారు. కానీ తరచూ తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు వివాదాస్పదంగా మారారు. సొంత పార్టీ శ్రేణులు సైతం ఆయనను వ్యతిరేకిస్తూ హై కమాండ్కు ఫిర్యాదు చేశాయి. ఈ తరుణంలో తిరువూరు సమన్వయ బాధ్యతలను కేసినేని చిన్నికి అప్పగించింది టిడిపి నాయకత్వం. అయితే తనను విస్మరించి మాజీమంత్రి జవహర్ ను తెరపైకి తెచ్చారని చిన్ని పై అనుమానం పెంచుకున్నారు శ్రీనివాసరావు. అప్పటినుంచి వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే కేవలం అక్కడ సమన్వయ బాధ్యతలను అప్పగిస్తే.. మరింత జఠిలం చేశారని ఎంపీ చిన్ని పై టిడిపి నాయకత్వం ఆగ్రహంగా ఉంది.కొద్ది రోజుల కిందట ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీ టికెట్ కోసం ఎంపీ చిన్ని తన వద్ద ఐదు కోట్లు డిమాండ్ చేశారని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అది మొదలు రచ్చ ప్రారంభం అయింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆ ఇద్దరూ టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారు. కొలికపూడికి ఇదే లాస్ట్ ఛాన్స్ అని ప్రచారం నడిచింది. అయితే క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరైన శ్రీనివాసరావు చంద్రబాబు పట్ల గౌరవ భావాన్ని ప్రకటించారు. ఆయన ఆదేశాల మేరకు నడుచుకుంటానని చెప్పుకొచ్చారు. దీంతో ఈ వివాదం ముగిసిందని అంతా భావించారు. కానీ లోకేష్ ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ నిర్వహించారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు ప్రజా దర్బార్ నిర్వహించకపోవడంపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు ప్రజా దర్బార్ నిర్వహించారు.

## ఎన్ని ఉన్నా ఆరోగ్యం లేకపోతే వ్యర్థం...

-మొదటిపేజీ తరువాయి

గుర్తుచేశారు. ఆనాటి నుంచి నేటి వరకు హిందూ ధర్మ పరిరక్షణకు కంచి పీఠం ఎంతో కృషి చేస్తోందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించిన విషయాన్ని ప్రస్తావించారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మే కంచి పీఠం, దేశవ్యాప్తంగా కంటి ఆసుపత్రులు స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని అన్నారు. శంకర ఐ ఫౌండేషన్ సాధించిన విజయాలను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఐదు దశాబ్దాల ప్రస్థానంలో దేశంలోని 10 రాష్ట్రాల్లో 14 కంటి ఆసుపత్రులను నిర్మించి, విజయవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 30 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు, 70 లక్షల మంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం సాధారణ విషయం కాదన్నారు. ఈ ఆసుపత్రుల్లో రోజుకు సగటున 750 ఉచిత కంటి ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిసి తాను ఆశ్చర్యపోయానని, ఇది మరే ఇతర సంస్థకు సాధ్యం కాని ప్రజా సేవ అని కొనియాడారు. కేవలం భారతదేశంలోనే కాకుండా నేపాల్, కాంబోడియా, నైజీరియా వంటి దేశాల్లోనూ సేవలందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. 'గిఫ్ట్ ఆఫ్ విజన్' అనే గ్రామీణ సేవా ప్రాజెక్ట్ కింద 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. నూతనంగా ప్రారంభించిన ఈ సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ బ్లాక్‌తో మన రాష్ట్రంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, దీని ద్వారా ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా 'రెయిన్‌బో ప్రోగ్రామ్' ద్వారా చిన్నారుల కంటి ఆరోగ్యంపై దృష్టి సారించడాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ లక్ష్యాలను కూడా చంద్రబాబు వివరించారు. 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' నిర్మాణంలో భాగంగా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ' అనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. అనారోగ్యమే నిజమైన పేదరికం అని, అందుకే ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రజారోగ్య సంరక్షణకు వినూత్న కార్యాచరణ అమలు చేస్తున్నామని, త్వరలోనే యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకురానున్నామని ప్రకటించారు. ప్రముఖ టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలను త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడటానికి శంకర ఐ హాస్పిటల్స్ వంటి సంస్థల సేవలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని అన్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, పేదలకు సేవ చేసే సంస్థలకు తమ సహకారం సంపూర్ణంగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో శంకర ఐ ఆస్పత్రి నిర్వహించే స్వర్ణోత్సవాల్లో తాను కూడా పాల్గొంటానని ఆయన ఆకాంక్షించారు.

## ఫైరింగ్ అనుభవం ధ్యానంలా అనిపించింది

-మొదటిపేజీ తరువాయి

తనకు ఎంతో ప్రశాంతతను ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. "ఈ అనుభవం నాకు ఒకరకమైన ధ్యానంలా అనిపించింది. చెన్నైలో ఉన్నప్పుడు మద్రాస్ రైఫిల్ క్లబ్‌లో సభ్యుడిగా ఉంటూ ప్రాక్టీస్ చేసిన పాత రోజులు గుర్తొచ్చాయి" అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ ఇలా ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించడం, వ్యక్తిగతంగా ప్రాక్టీస్ చేయడం ఆసక్తిని రేకెత్తించింది. కాగా, పవన్ కల్యాణ్ కాల్చిన కొన్ని రౌండ్లు 'బుల్స్ ఐ'కి అత్యంత సమీపంలో తాకడం విశేషం.

## 'ఒక్క ఛాన్స్' పొరపాటు వద్దు

**పట్నా:** బిహార్ అభివృద్ధి కోసం మరోసారి ఎన్డీయే కూటమిని గెలిపించాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిహార్ వెళ్లిన ఆయన.. పట్నాలో మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్ రాష్ట్ర అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే, అక్కడ మరోసారి ఎన్డీయే ప్రభుత్వానికే పట్టం కట్టాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఆ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండే 'డబుల్ ఇంజిన్ సర్కార్'తోనే ఇది సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ ప్రచారానికి చివరి రోజైన ఆదివారం నాడు ఆయన పాట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం బీహార్ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని, ఇలాంటి కీలక సమయంలో ప్రభుత్వ మార్పు జరిగితే మొత్తం ప్రక్రియ గాడి తప్పుతుందని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ తప్పిదాన్ని ఆయన ఉదాహరణగా చూపించారు. "మా రాష్ట్రంలో 'ఒక్క ఛాన్స్ ఇవ్వండి' అంటూ వైసీపీ అధికారంలోకి వచ్చింది. వారు పాలన చేపట్టిన తర్వాత అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. పెట్టుబడులు ఆగిపోయాయి. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని బీహార్ ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి" అని లోకేశ్ హితవు పలికారు. "బీహార్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చాలా అవసరం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కలిసి పనిచేస్తేనే బీహార్ కలలు సాకారమవుతాయి. ప్రస్తుతం అభివృద్ధి అనే విమానం రన్‌వేపై టేకాఫ్ కోసం సిద్ధంగా ఉంది. ఇది ఆగిపోవాల్సిన సమయం కాదు. అందుకే, మా కూటమికి ఐదోసారి అధికారం ఇవ్వండి. మేమంతా కలిసి రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి కాకముందు బీహార్‌లో 'జంగిల్ రాజ్' నడిచిందని లోకేశ్ గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చిన తర్వాతే రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. "నేను పాట్నాలోని పారిశ్రామికవేత్తలతో మాట్లాడాను. ఇక్కడి ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి పనులపై వారు ఎంతో సంతోషంగా ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌కు అత్యధిక నిధులు కేటాయించారు. ఆ తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. రెండు రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉండటం వల్లే ఇది సాధ్యమైంది" అని ఆయన వివరించారు. ప్రధానంగా మూడు కారణాల వల్ల బీహార్‌లో ఎన్డీయే గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు. నాయకత్వ పనితీరు, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం, ప్రభుత్వాల కొనసాగింపు అనేవి రాష్ట్ర పురోగతికి కీలకమన్నారు. 'వికసిత భారత్' లక్ష్యాలను చేరుకోవడంలో బీహార్ పాత్ర చాలా ముఖ్యమైనదని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం యువత ఎన్డీయే విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో భాగంగా లోకేశ్ బీహార్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతోనూ సమావేశమయ్యారు. రాష్ట్రాలు బలపడినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, సరైన సమయంలో దేశ ప్రజలు సరైన నాయకుడిని ప్రధానిగా ఎన్నుకున్నారని, ఫలితంగా గత దశాబ్ద కాలంలో భారత్ అపూర్వమైన అభివృద్ధిని సాధించిందని ఆయన పేర్కొన్నారు.

## నానికే కాపుకాస్తారా...

**విజయవాడ :** మాజీ మంత్రి పేర్ని నానికి క్రేజ్ ఉంది. మచిలీపట్నంలో ఆయనకు కాపు సామాజికవర్గం కూడా అండగా ఉండేది. ఎక్కువ మంది కాపులు ఆయనకు మద్దతిచ్చేవారు. కానీ 2019 ఎన్నికల తర్వాత పేర్ని నాని పై కాపుల్లో వ్యతిరేకత మొదలయింది. పేర్ని నాని ఒంటికాలిపై పవన్ కల్యాణ్ పై లేస్తుండటం, ఆయనపై విమర్శలు చేస్తుండటంతో సొంత సామాజికవర్గం నానికి దూరమయిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. పేర్ని నాని మంచి వాగ్దాటి ఉన్న నేత. నాడు జగన్ కేబినెట్ లో మంత్రిగా ఉండి పవన్ కల్యాణ్ ను టార్గెట్ చేయడం వల్లనే కాపు సామాజికవర్గం నానికి దూరమయిందన్నది వాస్తవం. అంతకు ముందు ఆయనకు బలంగా నిలిచిన వర్గం కూడా ఆయన వైపు నిల్చోకపోవడానికి జనసేన కారణమని చెప్పాలి.. కొన్ని పరిణామాలు పేర్ని నానికి అనుకూలంగా మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గత పదహారు నెలల నుంచి కొంత మౌనంగా ఉండటంతో పాటు కందుకూరు ఘటనపై మాట్లాడకపోవడంతో పాటు గతంలో మచిలీపట్నంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, నామినేటెడ్ పదవుల్లో తమకు అన్యాయం జరిగిందని భావించడం, మచిలీపట్నంలో ప్రస్తుతం కాంట్రాక్టులు, నామినేటెడ్ పదవులు కొందరికే దక్కుతుండటంతో నానికి అనుకూలంగా క్రమంగా కాపులు కూడా మారుతున్నారన్నది వాస్తవం. ఇది ఎవరు అవునన్నా కాదన్నా నిజం. అక్కడి పరిస్థితుల్లో మార్పులు కనిపిస్తున్నాయి స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే ఖచ్చితంగా ఫలితాలు నాని వైపు ఉంటాయన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికతోనూ ఫలితాలు ఉంటాయని అంటున్నారు. మచిలీపట్నం జనసేనలో మాత్రం కూటమి సర్కార్ పై కొంత అసహనం ఏర్పడింది. అందులోనూ టీడీపీపై కొంత వ్యతిరేకతతో ఉన్నారు. పవన్ కల్యాణ్ కూడా పార్టీ కోసం కష్టపడిన తమను పట్టించుకోవడం లేదన్న అభిప్రాయంలో ఉన్నారు. అయితే దీనిని పేర్ని నాని రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశముంది. మంత్రి కొల్లు రవీంద్ర కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంపై రోడ్డు విస్తరణ పనులు కూడా నాని బయటకు తెచ్చి తన వైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# ఉత్కంఠరం.. జూబ్లీహిల్స్ ఎన్నికలు

జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం తెలంగాణ రాజకీయ దిశను నిర్ణయించే కీలక కేంద్రంగా మరోసారి ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. హైదరాబాద్ నగర హృదయంలో ఉన్న ఈ నియోజకవర్గం సాంస్కృతిక, వ్యాపార, విద్యా, సినీ వర్గాల సమ్మేళనంగా నిలిచి, సామాజికంగా, ఆర్థికంగా అత్యంత ప్రభావవంతమైన వోటర్లను కలిగి ఉంది. ఈ ప్రాంతంలోని ఓటర్లు రాష్ట్ర రాజకీయ దిశను తరచుగా నిర్ధారించే పౌర సమూహంగా గుర్తింపబడ్డారు. అందుకే ప్రతి రాజకీయ పార్టీ ఇక్కడ గెలవడం కేవలం ఓటు విజయంగా కాకుండా, ప్రజాభిప్రాయాన్ని కొలిచే సూచికగా భావిస్తోంది. 2025 జూన్‌లో మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ సీటు ఖాళీ అయింది. ఆయన వరుసగా రెండు సార్లు విజయం సాధించి జూబ్లీ హిల్స్ ప్రజలలో విశ్వాసం పొందిన నేత. ఆయన మరణంతో ఏర్పడిన ఉపఎన్నిక ఇప్పుడు తెలంగాణ రాజకీయ దిశను నిర్ణయించే పరీక్షగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గోపీనాథ్ 80,549 ఓట్లు సాధించి విజయం సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్ 64,212 ఓట్లు పొందారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి 25,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ గణాంకాలే ప్రస్తుతం జరుగుతున్న ఉపఎన్నిక లో మూడు పార్టీల బలహీనతలు, బలాలను సూచిస్తున్నాయి. ప్రస్తుతం ఈ సీటు కోసం కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి , భారతీయ జనతా పార్టీ మధ్య త్రిపాక్ష పోటీ కొనసాగుతోంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది ప్రభుత్వ ప్రజాదరణ ను నిలబెట్టుకునే పోరాటంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, హైదరాబాదు భవిష్యత్తు వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. మహిళా వోటర్లు, మైనారిటీలు, ఉద్యోగ వర్గం, మధ్యతరగతి వర్గాలు కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాన వర్గాలు. ప్రభుత్వ పథకాలు "ఇంటి దాకా చేరాయి" అనే సందేశంతో ప్రచారం సాగుతోంది. బి ఆర్ ఎస్ పక్షానికి ఈ ఉపఎన్నిక "పార్టీ పునరుజ్జీవన సమరం"గా నిలిచింది. అధికారాన్ని కోల్పోయిన తర్వాత కేడర్‌లో ఏర్పడిన నిస్పృహను తొలగించడానికి, తమ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తుచేసి ప్రజా మద్దతు తిరిగి పొందడానికి పార్టీ బలంగా కసరత్తు చేస్తోంది. కేటీఆర్ నేతృత్వంలోని బృందం మాగంటి గోపీనాథ్ కుటుంబంపై ఉన్న సానుభూతిని కూడా తమవైపు మలుచు కోవాలని ప్రయత్నిస్తోంది. "మేము చేసిన అభివృద్ధే ప్రజల తీర్పు" అన్న నినాదంతో రోడ్లు, డ్రెయినేజ్, విద్యుత్, నీటి వసతులు, స్మార్ట్ కాలనీలు వంటి ప్రాజెక్టులను గుర్తుచేస్తూ హరీష్ రావు , ఇతర ప్రముఖ నేతలు ప్రచారం చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీకి ఇది నగర రాజకీయాల్లో తమ పునాదిని బలపరచుకునే పరీక్ష. "మార్పు ప్రారంభం జూబ్లీ హిల్స్ నుంచే" అన్న నినాదంతో ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేంద్ర వంటి




ప్రముఖులు ప్రచార బృందాన్ని బలపరిచారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి స్థానిక వ్యాపార వర్గాల్లో పరిచయం కలిగి ఉండటం పార్టీకి కొంత ప్రయోజనంగా మారవచ్చు. అదనంగా తెలుగుదేశం పరోక్ష మద్దతు కూడా బీజేపీకి ప్రోత్సాహాన్ని ఇస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జూబ్లీ హిల్స్ ప్రజలు అభివృద్ధి, మౌలిక వసతులు, ట్రాఫిక్ సమస్యలు, కాలువలు, రోడ్లు, పార్కింగ్, భద్రత వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంగా భావిస్తున్నారు. బహుళ అంతస్తు భవనాలు, వాణిజ్య కేంద్రీకరణతో పెరిగిన ట్రాఫిక్ సమస్యలు, కాలువల విస్తరణ లేకపోవడం, నీటి సరఫరా లోపాలు వంటి సమస్యలపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ అసంతృప్తిని కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తుండగా, బి ఆర్ ఎస్ తమ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసి కేడర్ ఉత్సాహాన్ని పెంచే ప్రయత్నంలో ఉంది. బి జె పి మాత్రం నగర అభివృద్ధి, కేంద్ర ప్రణాళికల సమన్వయంతో "డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తే హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా మారుతుంది" అని ప్రజల్లో నినదిస్తోంది. ఈ నియోజకవర్గంలో సుమారు 2.15 లక్షల వోటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 49%, పురుషులు 51%. మైనారిటీ వోటర్లు దాదాపు 25% వరకు ఉండగా, మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలు ప్రధాన వోటు బలం. గత ఎన్నికల్లో వోటింగ్ శాతం కేవలం 47% మాత్రమే ఉండటం గమనార్హం. ఈసారి అధిక వోటింగ్ జరిగితే కాంగ్రెస్‌కి, తక్కువ వోటింగ్ జరిగితే బి ఆర్ ఎస్ కు ప్రయోజనం కలుగుతుందనే విశ్లేషణ ఉంది. బి జె పి మాత్రం యువత, వ్యాపార వర్గం, ఉన్నత విద్యావంతుల వోటర్లలో తన వోటు శాతం పెంచుకోవాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే, మూడు పార్టీల మధ్య సమాన స్థాయి పోటీ ఉన్నప్పటికీ రాష్ట్ర అధికారంలో ఉన్న కారణంగా కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డి ఆకర్షణ, ప్రభుత్వ యంత్రాంగ మద్దతు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, పబ్లిక్ సెంటిమెంట్? ఈ అంశాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయి. బి ఆర్ ఎస్ పట్ల స్థానిక స్థాయిలో గోపీనాథ్ కుటుంబానికి ఉన్న సానుభూతి, కేడర్ నిబద్ధత సహకారం, ప్రభుత్వ వ్యతిరేక వాతావరణం అను కూలంగా మారవచ్చు. బి జె పి మాత్రం నగరాభివృద్ధి, పారదర్శక పాలన, జాతీయ నాయకత్వం వంటి అంశాలను ఎత్తి చూపి యువత వోటర్లను ఆకర్షించగలదే కాని గెలుపు మాత్రం కఠినంగా కనిపిస్తోంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక కేవలం ఒక నియోజకవర్గం ఫలితమేగాక తెలంగాణ రాజకీయ దిశను మారుస్తున్న ఒక యుద్ధ రేఖగా నిలిచింది. కాంగ్రెస్ గెలిస్తే రేవంత్ రెడ్డి నాయకత్వానికి బలం చేకూరుతుంది, ప్రభుత్వ ప్రజాదరణ పెరుగుతుంది. బి ఆర్ ఎస్ గెలిస్తే అది పార్టీ పునరుజ్జీవనానికి నాంది అవుతుంది, కేడర్‌కి ఉత్తేజం వస్తుంది. బి జె పి గెలిస్తే నగర రాజకీయాల్లో కొత్త ధ్రువం ఏర్పడుతుంది. ఏ ఫలితమొచ్చినా ఈ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయ సమీకరణాలను తప్పక మార్చబోతుంది. ప్రజల తీర్పే తుదికి రాజకీయ దిశను నిర్ణయించే శక్తి.

# పేదల పెన్నిధిగా 'లీగల్ సర్వీసెస్ అథారిటీ'

భారత దేశవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చేసిన లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆక్ట్ 1987 తీసుకురావడం జరిగింది. ఈ చట్టం 09 నవంబర్ 1995 నుంచి అమలులోకి రావడంతో ఆ రోజు ప్రత్యేకతను గుర్తించిన ప్రభుత్వం ప్రతి ఏట 09 నవంబర్‌న "జాతీయ న్యాయ సేవల దినం లేదా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ చట్టం ద్వారా జాతీయ స్థాయిలో "నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ లేదా జాతీయ న్యాయ సేవల అథారిటీ, రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నాయకత్వంలో "రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ(స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)", జిల్లా స్థాయిలో "జిల్లా న్యాయ సేవల అథారిటీ(డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)" ఆయా ప్రాంతాల బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తూనే అవగాహన కార్యక్రమాలను నిర్వహించుట జరుగుతున్నది. జాతీయ న్యాయ సేవల దినోత్సవం-2025 ఇతివృత్తంగా "న్యాయ సేవల అవగాహన అంతరాలను తగ్గించడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. న్యాయ దేవత, చట్టం ముందు అందరూ సమానమే. ఉన్న వారికి ఒక న్యాయం, లేని వారికి మరో న్యాయం అందుకున్న అకాలమిది. చేసే వారికి తగు శిక్షలు తక్షణమే పడాలి. న్యాయం కావాలని కోర్టులో కేసులు పట్టడం



చాలా ఖర్చుతో కూడుకున్న అంశం అని మనందరికీ తెలుసు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కలేదని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా న్యాయం అందించడం, న్యాయ సంబంధ అవగాహనలు నిర్వహించడం, మైనారిటీ/ఎస్‌సి/ఎస్టీ/మహిళలు/పిల్లలు/మానవ అక్రమ రవాణా విషవలలో చిక్కిన వారికి ఉచితంగా న్యాయ సేవలు లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా అందించడం జరుగుతోంది. న్యాయ హక్కుల పట్ల సరైన అవగాహన లేని సమాజంలో మనం ఉన్నాం. పేదలకు సహితం న్యాయమైన హక్కులు అనుభవించే అవకాశం ఇవ్వడమే న్యాయ సేవల అథారిటీ లక్ష్యంగా తీసుకోబడింది. క్షేత్ర స్థాయిలో లోక్ అదాలత్‌లను నిర్వహిస్తూ, సమస్యలకు పరిష్కారాలు అక్కడికక్కడే అందించే ప్రయత్నాలు ఈ అథారిటీల ద్వారా జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా సుప్రీమ్ కోర్టు స్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైకోర్టుల పరిధిలో 39 హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 37 స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 673 డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 2465 తాలూకా స్థాయి లీగల్ సర్వీసెస్ అథారిటీలు ఉచిత న్యాయ సేవలను బలహీన వర్గాలకు అందిస్తున్నాయి. లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా ఉచిత న్యాయ సేవలు, లీగల్ రైట్స్ పట్ల అవగాహనలు, న్యాయన్ని వేగంగా అందించడం, పేదలకు న్యాయ సేవలు అందుబాటులోకి రావడం, కోర్టు మెట్లు ఎక్కకుండానే న్యాయం పొందగలగడం, లోక్ అదాలత్‌లను నిర్వహించి సత్వరమే కేసులను పరిష్కరించడం లాంటి మహత్తర కార్యాలను న్యాయ సేవల అథారిటీలు నిర్వహిస్తున్నాయి. అందరికీ సరైన న్యాయం సమానంగా అందాలి. ఆర్థికంగా చితికిన బడుగుల చెంతకు న్యాయ సేవలు ఉచితంగా అందించబడాలి. చట్టం ముందు తరతమ భేదాలు ఉండకూడదు. కోర్టుల్లోకి చేరి దశాబ్దాలుగా కోర్టుల్లో కేసులు పొడిగించబడి కుటుంబాలు చితికి పోకూడదు. న్యాయం అందడానికి సమయం పట్టకూడదు. ఆలస్యంగా న్యాయం అందినా అది అన్యాయమే అవుతుందని గమనించి ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న లీగల్ సర్వీసెస్ అథారిటీలను ఆశ్రయించి సత్వర న్యాయం పొందాలని ఆశిద్దాం, కోర్టు మెట్లెక్కని రోజులు రావాలని కోరుకుందాం.

## బహువిధ ప్రాయోజితాలు...

## కార్తీక వనభోజనాలు

కార్తీకం భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన పవిత్రమైన మాసం. దీపారాధన, పూజలు, వ్రతాలు, నదీ స్నానాలు, ఉపవాసాలు ఈ నెలకు ప్రత్యేకతను చాటిచెప్పే అంశాలు. ఈ పవిత్ర నెలలో వన భోజనాల ఆచారం అనేక శతాబ్దాల నుండి కొనసాగుతున్నది. వన భోజనాలు అంటే ప్రకృతితో మమేకమై, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, విద్యా సంస్థలు, కలిసి భోజనం చేయడం. ఈ ఆచారంలో సామూహికత, ఆహ్లాద కరమైన అనుభవం, ప్రకృతి ప్రేమ ప్రధానంగా కనిపిస్తాయి. వనభోజనాల ప్రసక్తి అనేక ధార్మిక గ్రంథాల్లో ఉంది. 'కార్తిక పురాణం'లో కార్తిక పౌర్ణమి నాడు నైమి శారణ్యంలో మునులందరూ సూత మహర్షి ఆధ్వర్యంలో వన భోజనాలు ఏర్పాటు చేసుకు న్నట్లు పేర్కొన బడింది. వన భోజనాలకు ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్య పరంగా కూడా ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వనానికి వెళ్లడం వలన మనిషి ప్రకృతితో సమీపంగా గడపడం, సహజ వాతావరణంలో మానసిక ప్రశాంతతను పొందడం జరుగుతుంది. ఆధ్యాత్మిక దృక్పథం: ప్రకృతిని దేవతల రూపంగా భావించే భారతీయ సాంప్రదాయంలో, కార్తీక మాసంలో వన భోజనాలు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. ఆరోగ్యానికి ప్రయోజనం: ఆహ్లాదకరమైన వాతావరణంలో నిండి ఉన్న స్వచ్ఛమైన గాలి, పౌష్టికా హారం ఆరోగ్యానికి ఉపకరి స్తాయి. సామూహికత పెంపొందించడం: కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి గడపడం బంధాలను బలపరుస్తుంది. ఆచారాలు: వనభోజనాల్లో అనుసరించే ముఖ్యమైన ఆచారాలు ఈ విధంగా ఉంటాయి: ప్రకృతిని ఆరాధించడం: ప్రకృతిని దైవ స్వరూపంగా భావించి పూజలు చేయడం. చెట్ల క్రింద దీపాలు వెలిగించడం, మరియు వనంలో పూజలు నిర్వహించడం సాధారణ ఆచారం. దీపారాధన: వనాల్లో దీపాలను వెలిగించి ఆరాధించడం కార్తీక మాసంలో ప్రత్యేక సంప్రదాయం. దీపారాధన ప్రకృతికి కృతజ్ఞతగా భావించ బడుతుంది. పౌష్టికాహార భోజనం: పులిహోర, పెసరపప్పు చారు, పచ్చడి వంటి సంప్రదాయ భారతీయ వంటకాలు వనభోజనాల్లో ప్రాముఖ్యం పొందుతాయి. ఈ వంటకాలతో పాటు తాజా పండ్లు, ఆకు కూరలు వంటి ప్రకృతి దత్త ఆహార పదార్థాలు కూడా వాడతారు.

ప్రకృతి సౌందర్యం: వన భోజనాలు ప్రకృతి గర్భంలో గడిపే ఒక అరుదైన అవకాశంగా మారతాయి. పచ్చని చెట్లు, పువ్వుల సువాసన, స్వచ్ఛమైన గాలి మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. ఆహ్లాదకరమైన అనుభవం: కుటుంబం, స్నేహితులతో కలిసి హాస్యంతో, చర్చలతో గడపడం ఈ ఉత్సవం ప్రత్యేకత. పర్యావరణ చైతన్యం: ఈ ఆచారం ద్వారా ప్రకృతిని కాపాడు కోవడం, చెట్ల ప్రాముఖ్యతను యువతకు తెలియ జేయడం వంటి సందేశాలు అందిస్తాయి. సామాజిక ప్రాముఖ్యత...వనభోజనాలు వ్యక్తిగత సంబంధాలను బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి నేటి సమాజంలో జీవనశైలిలో కుటుంబ సమావేశాల పునరుజ్జీవనానికి దోహదం చేస్తాయి. బంధుత్వాల బలపరిచే పండుగ: వనభోజనాలు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అందరినీ ఒకచోట చేర్చి ఆనందాన్ని పంచే పండుగ. ఇది వ్యక్తిగత సంబంధాలను బలపరచడంలో సహాయ పడుతుంది. సామాజిక ఐక్యత: వనభోజనాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి వస్తారు. సామూహిక సమావేశాలు సమాజం మధ్య ఐక్యతను పెంపొందిస్తాయి. సంస్కృతీ ప్రాధాన్యం: వన భోజనాల ద్వారా పాత సంప్రదాయాలను రీత్యా కొనసాగించి, కొత్త తరం వారికి ఈ సంప్రదాయాల విలువను నేర్పుతాం. నేటి కాలంలో వన భోజనాలు: ఆధునిక జీవనశైలిలో వన భోజనాల వంటి సంప్రదాయాలు క్రమంగా తగ్గుముఖం పడు తున్నాయి. అయితే కార్తీక మాసంలో వనాల్లో భోజనం చేయడం ద్వారా మనం ప్రకృతి ప్రేమను ప్రదర్శించడమే కాకుండా, కుటుంబ సమైక్యతను ప్రోత్సహిస్తాం.

## గొర్రెలు దొంగతనం కేసులు ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



రాజశ్రీ అనంతపురం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు మరియు గుంతకల్లు వారి ఉత్తర్వులు మేరకు గుత్తి పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ అయిన :250/2025 బ/ం 303(2) లో కేసులో రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు గుత్తి పోలీస్ స్టేషన్ సిఐ రామ రావు మరియు ఎస్ఐ కె.సురేష్ మరియు సిబ్బంది తో 09:11:2025 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు గుత్తి ఫోర్ట్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న బయలు ప్లాట్స్ నందు క్రింది తెలిపిన ముద్దాయిలు 1.పెనుకొండ నారాయణ 68 పెద్ద రంగన్న , టీ.కొత్తపల్లి, ఏరుకుల కులం, గ్రామం, గుత్తి మండలం 2.పెనుకొండ శ్రీనివాసులు 53 సం, లేట్ వెంకటన్న , ఎరుకుల కులం, టీ.కొత్తపల్లి గ్రామం.గుత్తి మండలం అనువారు 16 గొర్రెలను, పెట్టుకుని ఉండగా వారిని పట్టుకొని అరెస్టు చేసి ,వారి వద్ద నుండి 16 గొర్రెలను, వాటి విలువ సుమారుగా 1,92, 0000/ లను స్వాధీనం చేసుకోవడం జరిగినది.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణలి




**వెల్దుర్తి నవంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్** పత్తికొండ పట్టణంలో ఈ నెల 12వ తేదీన జరగబోయే,మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేక ర్యాలీకి పత్తికొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు,విద్యావేత్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు అందరూ సమిష్టిగా హాజరుకావాలని కోరుతూ,వెల్దుర్తి వైఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారులి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల సొమ్ముతో నిర్మాణ దశలో ఉన్న పది ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు నిధులు లేవని సాకుతో సీఎం చంద్రబాబు నాయుడు వాటిని తమ బినామీలకు అప్పగించే కుట్రలు చేస్తున్నారని,తీవ్రంగా విమర్శించారు.ప్రజా ఆరోగ్య హక్కును కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ర్యాలీలో భాగస్వాములు కావాలని,ప్రభుత్వ వైద్య విద్యను రక్షించే ఉద్యమంలో ప్రజలే బలమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి,ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వర్ రెడ్డి,జడ్పీటీసీ దాదేపోగు సుంకన్న,యువజన విభాగం పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షుడు అశోక్ రెడ్డి తో పాటు జిల్లా,మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐ.. వరమా.. శాపమా?

ప్రస్తుతం ప్రపంచాన్ని శాసించే దిశగా పయనిస్తున్న అత్యాధునిక సాంకేతికత కృత్రిమ మేధ (ఎఐ) యుగంలో జీవిస్తున్నాం. ఈ మధ్యకాలంలో విడుదలవుతున్న దాదాపు ప్రతి సాధనం (సాఫ్ట్‌వేర్) ఏఐ వెర్షన్‌ను అందిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకు నేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఒక సర్వే ప్రకారం, ప్రతి ఇద్దరు భారతీయుల్లో ఒకరు ఏదో ఒక రూపంలో ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తున్నారట! ఒక్క ఏఐ అనే కాదు ఏ సాంకేతికత అయినాసరే దాన్ని'మానవాళికి వరం' అంటూ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు! అయితే, ప్రతివ్యక్తికీ మోసగించే ప్రవృత్తి కూడా ఒకటి ఉంటుందని మరోపక్క శాస్త్రాలు హెచ్చరిస్తున్నాయి! ఇలాంటి పరిస్థితుల్లో, మనం ఏఐని సంపూర్ణంగా విశ్వసించగలమా?భగవద్గీత ప్రకారం, ప్రతీ ఆవిష్కరణ భగవంతుడు ప్రేరేపించిన బుద్ధితో ప్రకృతిలో సూక్ష్మ నియమాలను కనుగొనడం ద్వారా లభిస్తుంది. ప్రతి సాంకేతిక ఆవిష్కరణ ఒక కత్తితో పోల్చదగినది. ఒక వైద్యుడు కత్తిని ఉపయోగించి ఆపరేషన్ చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడగలడు. ఒక దుర్మార్గుడు అదే కత్తిని మరోవ్యక్తి ప్రాణాలను తీసేందుకూ ఉపయోగించగలడు. కాబట్టి, ఇక్కడ ప్రశ్న కత్తి మంచిదా, చెడ్డదా అని కాదు. దాన్ని ఎలా ఉపయోగిస్తారన్నదే అసలు విషయం. అదే విధంగా, ఏఐ సాంకేతికత స్వతహాగా మంచిదికానీ చెడ్డదికానీ కాదు. దాన్ని ఎలా ఉపయోగిస్తారన్నదే ముఖ్యం. ప్రపంచంపై ఆధిపత్యం చెలాయించేందుకా, లేదా ధనికులుగా మారేందుకా! భగవత్ సంబంధితమైన సాంస్కృతిక విలువలను ప్రోత్సహించి సమాజంలో మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించేందుకా?కృత్రిమ మేధస్సు (ఎఐ), అణుశక్తి, ఇతర శక్తిమంతమైన సాంకేతికత ఏదైనా సరే, దానిని కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే కలిగే దుష్పరిణామాలను గురించి హరేకృష్ణ ఉద్యమ సంస్థాపక ఆచార్యులైన శ్రీల ప్రభుపాదుల వారు తమ భగవద్గీత భాష్యంలో స్పష్టంగా హెచ్చరించారు. భౌతిక ప్రపంచంలో సాధ్యమైనంత వరకు సుఖం అనుభవించాలని ప్రయత్నిస్తూ, ఇంద్రియ సుఖాల కోసం ఏదో ఒక కొత్త దాన్ని కనిపెట్టడంలోనే వాళ్లు ఎల్లప్పుడూ నిమగ్నులై ఉంటారు. అలాంటి భౌతిక పరిశోధన ఫలితాలు మానవ నాగరికత పురోభివృద్ధిగా పరిగణించినప్పటికీ, ప్రజలు రోజురోజుకూ హింసాప్రాయులుగా, క్రూరులుగా తయారవుతున్నారు. జంతువుల పట్ల, సాటి మనుషుల పట్ల హింసా ప్రవృత్తిని పెంచుకుంటున్నారు. తోటి జీవులతో ఎలా మెలగాలో వారికి తెలియడం లేదు. తమ పరిశోధనల ద్వారా అందరికీ వినాశనాన్ని చేకూర్చే వస్తువులను కనిపెట్టే వాళ్లు ప్రపంచానికి శత్రువులుగా పరిగణన పొందుతారు.మనిషి పుటింది మొదలు గిట్టే వరకు సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తూనే ఉంటుంది. మనిషి తన మేధస్సుకు, మనుగడకు ఎదురయ్యే ప్రతి సమస్యలను, సవాళ్ళను అధిగమించి ఎప్పటికప్పుడు వాటిని అవకాశాలుగా మార్చుకుంటూనే వస్తున్నాడు. తాజాగా కృత్రిమ మేధస్సు (ఏఐ) మానవునికి సవాల్‌గా మారుతుందా అన్నది ఆలోచించాల్సిన అంశం.తన శారీరక శ్రమను తగ్గించుకోవడానికి అనేక రంగాల్లో పరిశోధనలు చేసి వాటికి

# నెల్లూరు 14వ డివిజన్ లో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి అద్భుత స్పందన...





మేము సైతం అంటూ విశేషంగా తరలివచ్చిన ప్రజలు..

**నవంబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు 14వ డివిజన్ ఏసీ నగర్ సెంటర్ లో డివిజన్ ఇంచార్జ్ గిరిధర్ రెడ్డి గారు మరియు నాయకులు సాకేష్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జి ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటుకు అప్పగిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పిలుపునిచ్చిన కోటి సంతకాల సేకరణ ఉద్యమం గురించి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు ప్రజలకు వివరించి వారి సంతకాలు సేకరించారు.

**పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ.** కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యక్రమానికి ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను వంద రూపాయలకే తన సొంత ఎమ్మెల్యేలు, మంత్రులకు చంద్రబాబు నాయుడు కట్టబెట్టడంపై ప్రజలు ఆగ్రహిస్తున్నారని అన్నారు. పేదవారికి ప్రభుత్వ వైద్య సేవలు చెరువకాకూడదన్న కుట్రపూరిత ఆలోచనలతో ఈ విధమైన వింత ధోరణిని చంద్రబాబు నాయుడు అవలంబిస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ మళ్లీ ఈ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. 14వ డివిజన్ లో డివిజన్ ఇంచార్జ్ గిరిధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగిందన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందిస్తూ ఈ ఉద్యమంలో భాగస్వాములవు తున్నారని తెలిపారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేసి ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సెక్రెటరీ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, జాయింట్ సెక్రెటరీ బాలకృష్ణారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, వైసిపి మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి అబ్దుల్ రవూఫ్, వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ళ కిషన్, యువజన నాయకులు సాకేష్ రెడ్డి, కార్పొరేటర్లు కరిముల్లా, గుంజి జయలక్ష్మి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, 3,11,16 డివిజన్ ఇన్చార్జులు నారాయణరెడ్డి, మహేష్ యాదవ్, సగిలి జయరామిరెడ్డి వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించిన:ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:(అక్టోబర్ 09ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు)**:ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదివారంవిజయవాడ రూరల్ మండలం గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.50 కోట్లతో అంతర్గత రహదారుల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అనంతరం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు లు కలిసి గొల్లపూడి మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే రైతులు విక్రయానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 'రైతులు, ప్రజల బహిరంగ ప్రయోజనాల కోసం ఇక్కడ రూ.10.35 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మార్కెట్ యార్డుకు శాశ్వతంగా ఆదాయాన్ని సమకూర్చే దుకాణాల సముదాయం, రైతు బజారు కూడా నిర్మాణం పూర్తి కావచ్చునట్లు పేర్కొన్నారు.





రాష్ట్రంలో గొల్లపూడి ఏ.ఎం.సి ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోందన్నారు. దీనికి భూములు ఇచ్చిన గొల్లపూడి రైతుల త్యాగఫలం స్ఫూర్తిదాయకం అన్నారు. గొల్లపూడి ఏ.ఎం.సి కమిటీని అభినందించారు. కూటమి సర్కారు సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కొనుగోలు చేసిన రోజుల వ్యవధిలోనే రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట లో కాపు వనసమారాధన లో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట టౌన్ లో స్థానిక కాపుకల్యాణమండపం ఆవరణలో జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కాపు కార్తీకమాస వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వనసమారాధన కార్యక్రమం కి జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కాపులు అందరూ ఇక్కడికి వచ్చి కలిసి భోజనం చేయడం అనేది చాలా మంచి కార్యక్రమం అని, ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, కాపులు ఐకమత్యంగా ఉండి కాపు కులంలో ఆర్థికంగా వెనుకబడినటువంటి మన సోదరులకి చేయూతనిస్తూ వారిని కూడా మనతోపాటు ముందుకు తీసుకెళ్లాలని, కాపులు ఆర్థికంగా బలంగా తయారయ్యి, పారిశ్రామికవేత్తలుగా , రాజకీయ నాయకులుగా రాణించాలని ఆ ఆశాభావం వ్యక్తపరిచారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట నియోజకవర్గం జనసైనికులు నాయకులు కార్యకర్తలు, కాపు కుటుంబ సభ్యులు భారీగా హాజరయ్యారు.

## ఆదివాసీ టీచర్స్ ఆవిర్భావ దినోత్సవం

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 8** :మండలంలోని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం నెమలిపేట పాఠశాల నందు ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు సోడే వెంకటనారాయణ మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రాంతం లో టీచర్స్ పోస్ట్ లు ఆదివాసులుకు మాత్రమే కేటాయించాలని అలాగే షెడ్యూల్ ఏరియా ప్రాంతం లో ఉద్యోగ నియామకం చట్టం చేయాలనీ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ఏరియా ప్రాంతం లో ఆదివాసీలు ఇప్పుడిప్పుడే ఉద్యోగ రంగంలో అభివృద్ధి చెందుతున్న దశలో టీచర్ పోస్ట్ లు ఏజెన్సీ కి దూరం చేయటం జరిగిందని,2022 సంవత్సరంలో జీ ఓ నెం 3 ని సుప్రీంకోర్టు రద్దు చేయటం జరిగింది.ఏజెన్సీ ప్రాంతం ఉన్నా



నిరుద్యోగ వ్యవస్థ ఎక్కువ ఉండటం జరుగుతుంది.కూటమి ప్రభుత్వం ఆదివాసీలను దృష్టిలో ఉంచుకొని షెడ్యూల్ ఏరియా ప్రాంతం లో జీ ఓ నెం 3 ని పునరీర్దరించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్యకర్తలు బంధం.వీరబాబు, శీలం. వెంకటేశ్వర్లు. బంధం ముత్యాలరావు బంధం. వెంకటేశ్వర్లు. చిదరా, రాధ.మచ్చా సీత సోడే.నరేష్. వర్ష.రమేష్. మడకం. మహేష్. సోడే వెంకటేష్ పాల్గొన్నారు.

## శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్,

కమిటీ సభ్యుల అభినందన సభలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,వారి సతీమణి కోటంరెడ్డి సుజిత మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.



**నవంబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో తండ్రీ, కుమారుడు చైర్మన్లుగా అవ్వడం దేవస్థానం చరిత్రలో ఇదే ప్రథమం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఆ దేవుడి ఆశీస్సులు ఉంటేనే ట్రస్ట్ బోర్డు సభ్యులు అవుతారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు నరసింహకొండ దేవస్థానం అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు నిధులు ఇస్తామని మాట ఇచ్చారు. కార్యరూపం దాల్చేదానికి మీ శానసభ్యుడిగా శక్తివంచన లేకుండా పనిచేస్తా నెల్లూరు జిల్లా కేంద్రంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఏకధాటిగా ఒకటికి మూడు సార్లు భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అయ్యాను అంటే ప్రజల ఆశీస్సులు, నాయకుల, కార్యకర్తల కష్టం మరియు నరసింహస్వామి ఆశీస్సులతోనే పొట్టేపాళెం కలుజుపై బ్రిడ్జి కి అతిత్వరలోనే శంకుస్థాపన చేసి రికార్డు స్థాయిలో పూర్తిచేస్తాం. టీడీపీ జెండా పట్టుకొని మోస్తున్న ప్రతి నాయకుడి, కార్యకర్త గౌరవం కాపాడుతా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

## మృతుడు బయలపాటి ఏసుకు టిడిపి నేతల ఆర్థిక చేయుత





**జి.కొండూరు:(అక్టోబర్ 09ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ బి.నాగేశ్వరరావు)**:మండల కేంద్రమైన జి.కొండూరులో... బీసీ కాలనీ జంగాల పేట కు చెందిన బయలపాటి వెంకటేశ్వరావు కుమారుడు బయలపాటి ఏసు ఆదివారం గుండెపోటు రావడంతో అకాలంగా మృతి చెందారు. ఈ తరుణంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అంకేం సురేష్ తండ్రి అంకేం మాధవరావు అలాగే టిడిపి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జురు వెంకటేశ్వరరావు( బుల్లి), పజ్జురు జగన్ తదితరులు మృతుని కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆదేశాల ప్రకారం మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మృతుల కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రపంచవ్యాప్త అఖండ సాయి నామ సంకీర్తన



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయించి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా 24 గంటల పాటు జరిగే అఖండ సాయి నామ సంకీర్తనలో భాగంగా కాకినాడ జిల్లా కిర్లంపూడి శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అఖండ సంకీర్తన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. శ్రీ సత్య సాయి రాష్ట్ర సమితి పిలుపు మేరకు గత కొంతకాలంగా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కిర్లంపూడి శ్రీ సత్యసాయి సేవా సమితి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి పాఠకులకు తెలిసిందే. సేవ చేయడమే పరమావధిగా భావించిన శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అదే బాటలో మన కిర్లంపూడి సమితి సభ్యులు మెడికల్ క్యాంపులు అన్నదాన కార్యక్రమములు సమాజంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తమదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత కొన్ని సంవత్సరములుగా కిర్లంపూడి పరిసర గ్రామాలలో ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొని ప్రజల మన్ననలు పొందారు. భగవాన్ శ్రీ సత్యసాయి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

## కడప జిల్లా తైక్వాండో సబ్ జూనియర్, కేడెట్, సీనియర్ క్యైరోగి, పూమ్సే ఛాంపియన్‌షిప్ ఘనంగా ముగిసింది.




**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరులో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించిన కడప జిల్లా తైక్వాండో సబ్ జూనియర్, కేడెట్, సీనియర్ క్యైరోగి మరియు పూమ్సే ఛాంపియన్‌షిప్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పోటీలు చాలా గ్రాండ్‌గా అలాగే ఫెయిర్ సెలెక్షన్ విధానంలో జరిగాయని తెలిపారు. విజయం సాధించిన క్రీడాకారులు ఏ పి టి ఏ ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 17 వరకు కాకినాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి: 1వ స్థానం కొడూరు టీమ్ 2వ స్థానం ప్రొద్దుటూరు టీమ్ 3వ స్థానంపులివెందుల టీమ్ విజేత జట్లకు ఎస్.ఐ వెంకట్ రెడ్డి ట్రోఫీలను అందజేశారు. కడప జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కమల్ గారులి ఈ వివరాలను వెల్లడించారు. ఈ పోటీలలో ముఖ్య అతిథులుగా ఎస్.ఐ వెంకటరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ బి. సి అధ్యక్షులు మురళీ మోహన్, ప్రెసిడెంట్ మౌల ఖజాంచి శివాజీ, టెక్నికల్ ఇన్‌చార్జ్ సుధీర్ పాల్గొన్నారు. కమల్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంలో సహకరించిన అన్ని కోచ్‌లు, టెక్నికల్ అధికారులు, క్రీడాకారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# వైభవంగా త్రినాథ త్రివటి క్షేత్రం వద్ద త్రినాథుల మేళ








- బ్రహ్మ , విష్ణు ,మహేశ్వరుల స్వరూపాలుగా మర్రి వృక్షాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- దల్లిపేట గ్రామస్తుల సహకారంతో భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ
- మహా వృక్షాలకు వేద మంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు
- త్రినాథ త్రివటి క్షేత్రం అభివృద్ధి పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి : స్వామి శ్రీనివాసా నంద

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలం తండ్యాం గ్రామంలో స్వయంభూగా మూడు మర్రి చెట్లు వెలిసాయి. ఆ చెట్లు వెలసిన చోటు త్రినాథ త్రివటి ధర్మ క్షేత్రంగా ప్రసిద్ధి గాంచింది. కాశీని తలపించే పుణ్యక్షేత్రంగా పేరున్న శ్రీ త్రినాథ త్రివటి ధర్మ క్షేత్రం ప్రాంగణం ఎంతో ఆధ్యాత్మికతను సంతరించుకుంది. 400 ఏళ్ళ చరిత్ర కలిగిన ఈ మహా వృక్షాలను సాక్షాత్తూ బృహ్మ , విష్ణు , మహేశ్వరుల స్వరూపులుగా భక్తులు భావిస్తూ ఉంటారు. కార్తీక మాసంలో విశేషంగా ఆ చెట్లకు పూజలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ మేరకు కార్తీకమాసం సందర్భంగా జ్యోతిస్వామి ఆధ్వర్యంలో మూడవ ఆదివారం నాడు అర్చకులు సంతోష్ శర్మ వేద మంత్రోర్చనల మధ్య బ్రహ్మ , విష్ణు, మహేశ్వరులకు విశేషంగా పూజలు నిర్వహించారు. గ్రామస్తుల తో పాటు సమీప గ్రామాల నుండి ప్రజలు పాదయాత్ర తరలివచ్చి పూజలు నిర్వహించారు. తమ కోరికలు నెరవేరాలని బ్రహ్మ , విష్ణు , మహేశ్వరులను వేడుకుంటూ త్రినాథ మేళ సమర్పించారు. దీపారాధన , ప్రత్యేక పూజలతో పాటు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు .భక్తుల జయ జయ ద్వానాలతో ఆ ప్రాంగణం అంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. అనంతరం దల్లిపేట గ్రామానికి చెందిన కంబాపు సూర్యారావు,బి రఘురామ్ , , దల్లి పాపినాయుడు ,గ్రామ పెద్దల ,గ్రామ ప్రజల సహకారంతో భారీ ఎత్తున నిర్వహించిన అన్నదానంలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ మాట్లాడుతూ నాలుగు వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మహా వృక్షాలు వాటి యొక్క చారిత్రక మహిమను వెలికి తీస్తే పొందూరు మండలం రాష్ట్ర పటంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుంటుంది అని పేర్కొన్నారు. హుద్ హుద్ వంటి తుఫాన్ సమయంలో కూడా ఈ మహా వృక్షాలు నుండి ఒక్క ఆకు రాలేకపోవడం ఈ వృక్షాల మహిమ అని తెలిపారు. ఇంతటి మహిమగల క్షేత్రం పై ప్రభుత్వం తో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం వారు కూడా నిధులు అందజేసి క్షేత్రం అభివృద్ధికి సహకరించాలని కోరారు.సందర్భంగా ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ మాట్లాడుతూ కాశీని తలపించే పుణ్యక్షేత్రంగా పేరున్న శ్రీ త్రినాథ త్రివటి ధర్మ క్షేత్రం ప్రాంగణం ఎంతో ఆధ్యాత్మికతను సంతరించుకుందన్నారు. జిల్లా లో పలు పర్యాటక కేంద్రాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా ఈ త్రినాథ త్రివటి క్షేత్రానికి ఘనమైన చరిత్ర ఉందని ఈ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతిస్వామి ,పెద్దింటి రావిబాబు ,ప్రసాద్ గురుభవానీ ,నారాయణ స్వామి ,కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## రేపు చింతకుంటలో మూడవ కార్తీక సోమవారం సందర్బంగా శివాలయంలో ప్రత్యేక పూజలు



**దువ్వూరు, నవంబర్ 09,( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో రేపు కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా శివ పార్వతులకు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. సోమ వారం పూజ అనంతరం మధ్యాహ్నము అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు గ్రామ శివాలయం కమిటీ సభ్యులు తెలిపారు. కావున మండలంలోని ప్రజలందరూ హాజరై తీర్థప్రసాదాలు స్వీకరిం చవలసినదిగా కోరారు.

## ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుని నియామకం

- అధ్యక్షునిగా సనపల శ్రీనివాస్ రావు,ఉపాధ్యక్షునిగా జగ్గు నాయుడు





**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :**ఆమదాలవలస ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ఎనలేని సేవలందించిన సనపల శ్రీనివాసరావు నియమితులయ్యారు. పాత కమిటీ కాలపరిమితి ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. స్థానిక ఎస్సెస్సెన్ కళ్యాణ మండపంలో నిర్వహించిన జర్నలిస్టుల సమావేశంలో ఈ నియామకం జరిగింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ నాపై నమ్మకముంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. జర్నలిస్టుల ఐక్యతకు కట్టుబడి ఉంటానని అన్నారు.ప్రధానంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడతానని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ళ స్థలం కల్పించే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళతానని స్పష్టం చేశారు.ఉపాధ్యక్షుడిగా ఒమరవిల్లి జగ్గునాయ్డు,కార్యదర్శి గా బొడ్డేపల్లి రవికుమార్, సహాయ కార్యదర్శిగా రెడ్డి తవుడు,కోశాధికారిగా సనపల చంద్రశేఖర్, సబ్యులుగా దుప్పల శేఖర్,సువ్వారి ఢిల్లీ శ్వరరావులను ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షుడి హోదాలో పేడాడ పూర్ణారావు నూతన అధ్యక్షుడు సనపల శ్రీనివాసరావు రావుకు బాధ్యతలు అప్పగించారు.

# విజయవంతమైన మెగా ఉచిత వర్మకళ వైద్య శిబిరం

**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పట్టణంలోని వై.యం.ఆర్ కాలనీలో నూతనంగా కేర్ మరియు క్యూర్ వర్మ కళ చికిత్స కేంద్రం నూతన ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం ప్రముఖ వైద్యుల చేత ఉచిత వర్మ కళ శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపు నందు 200 మంది రోగులకు వైద్యం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాదిక్ బాషా మాట్లాడుతూ తమ శిబిరంలో 21 థెరపీ పద్ధతుల ద్వారా వైద్యం చేయడం జరుగుతున్నదని అందులో వర్మ కళ అనేది ఎంతో ప్రాచీనమైనదని దీని ద్వారా ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు నయం చేయవచ్చునని తెలిపారు. అలాగే వర్మ కళ వృషపారం పర్యముగా తమకు రావడం చాలా సంతోషంగా ఉన్నదని తమ కుటుంబ సభ్యులు అందరూ కూడా వైద్యం నందు ప్రావీణ్యం కలవారని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది గొర్రె శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత ఆహార అలవాట్లు మార్పు వల్ల రోగములు అధికమవుతున్నాయని ఆహార సమయాలలో కూడా మార్పు వచ్చిందని అందుకు డాక్టర్ ఇచ్చు సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. మరో ముఖ్య అతిథి న్యాయవాది ఆర్.వి.శేషయ్య మాట్లాడుతూ 21 థెరపీల ద్వారా వైద్యం అందిస్తున్న డాక్టర్ సాదక్ భాషాని అభినందనలు తెలుపుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి డబ్బులు సమయం వృధా చేసుకోకుండా ఇక్కడ వైద్యం చేయించుకుని ఆరోగ్య వంతులు కావాలని వివరించారు. ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ సుభాన్ భాష, ముసదిక్ బాషా, డాక్టర్ సానియా బేగం వైద్య సేవలందించగా ఈ కార్యక్రమంలో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మన ప్రజా సేవా సంస్థ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, ఆర్నాల్డ్ జిమ్ న్యామతుల్లా ఆర్.టి.సి బాబా పాల్గొన్నారు.




## స్థానిక శివాలయంలో రుద్రాభిషేక పూజలు



**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానము ప్రొద్దుటూరు మన అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రాతః కాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు ఉదయం 06: 00 గం౦ఎగంటలకు విశేషముగా గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉప దేవత మృత్యుంజయ మహా హోమములు జరిగినాయి. ఈ కార్యక్రమములో ఆలయ ఈ.ఓ. మరియు సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య గారు ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా కార్యక్రమములు ఘనంగా పూర్తి చేశారు

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:(అక్టోబర్ 09 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కార్తీక వనసమారాధన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.అలాగే మైలవరంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 16 నుంచి ఏకాదశ (11వ) మహా అన్నసమారాధన నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, మైలవరం పట్టణంలో ఆదివారం ఆవిష్కరించారు. అలాగే ద్వారకా తిరుమల దేవస్థానం ఛైర్మన్ రాజా యస్.వి. సుధాకరరావు సహకారంతో అయ్యప్ప స్వామి భక్తులు సీఏ సుంకర అక్కయ్య నాయుడు ఆధ్వర్యంలో ఏకాదశ (11వ) మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని 16-11-2025న ఉదయం 11.30 గంటలకు గౌరవ మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు , ద్వారకా తిరుమల దేవస్థానం ఛైర్మన్ రాజా యస్.వి. సుధాకరరావు దివ్యక రములచే ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. అనంతరం మైలవరం నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం పట్టణంలో నిర్మించనున్న కాపు కళ్యాణ మండప నిర్మాణానికి వంగవీటి రంగా పేరుతో రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. మైలవరంలో శ్రీ కృష్ణదేవరాయ ఛారిటబుల్ సొసైటీ మైలవరం పట్టణ కాపు సంఘం కార్తీక వనసమారాధన కార్యక్రమంలో జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పేదల పక్షపాతి, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంపద అయిన మైలవరం పట్టణంలో దివంగత వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని నెలకొల్పిన అవకాశం తనకు ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.



మైలవరం నియోజకవర్గ పరిధిలో కాపు సామాజిక వర్గానికి తగు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. అందరం అన్నదమ్ముల్లా కలిసి మెలిసి మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని పేర్కొన్నారు. ఎటువంటి విభేదాలు లేకుండా అందరం సమైక్యంగా ముందుకు వెళ్ళాలని, జాతి నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. పద్మశాలీయుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మైలవరంలో ఆదివారం జరిగిన పద్మ శాలీయుల కార్తీక వనసమారాధనలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా ఉండి ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్తీక వనసమారాధనలో పాల్గొనటం ముదావహం అన్నారు. శివునికి ప్రీతిపాత్రమైన ఈ కార్తీక మాసంలో సంప్రదాయం ప్రకారం వనసమారాధన నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గంలో తనను మీలో ఒకనిగా ఆదరించి, అక్కున చేర్చుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మీకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడతానని పేర్కొన్నారు. పద్మశాలియుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి ఘనస్వాగతం లభించింది. ఆయన్ని వారి సంప్రదాయం ప్రకారం మెడలో నూలు దండ వేసి ఘనంగా సత్కరించారు. అలాగే వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి.మైలవరం పట్టణంలోని వివేకానంద హైస్కూలులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్, విజయవాడకు చెందిన వైద్యులు రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ముందుజాగ్రత్తలు తీసుకుంటూ, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయిస్తూ, తగు ఆరోగ్య నియమాలు పాటిస్తే అకస్మాత్తుగా వచ్చే ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, ప్రతిరోజూ వ్యాయామంతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు.ఈ సందర్భంగా మైలవరం మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన మహిళ కె.రాజమ్మ ఆయాసం ఎక్కువగా ఉండి బాధపడుతూ ఉండగా ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదేశించారు.ఓణీలు, పంచల వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామానికి చెందిన చి..కారుణ్య శివశ్రీ చి..రోహిత్ సాయి ఓణీలు, పంచల వేడుకల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదివారం పాల్గొన్నారు.మైలవరం ప్రముఖులు, లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ గోగులమూడి సత్యనారాయణరెడ్డి ఇటీవల మృతి చెందారు. మైలవరం పట్టణంలోని ఆయన నివాసంలో ఆదివారం సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ దివంగత గోగులమూడి సత్యనారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ నిరోధక ఉద్యమం విజయవంతం

› పేదల పక్షాన నిలిచిన కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు - మూసాని శ్రీనివాస్ రెడ్డి



**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** దేశవ్యాప్తంగా జరిగిన ఓటు చోరీ నిరోధక ఉద్యమం కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అవగాహన కార్యక్రమాలు విజయవంతం గా ముగిశాయి. ఈ సందర్భంగా కడప పార్లమెంట్ ఇంచార్జ్, పీసీసీ సెక్రటరీ ముసలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై చైతన్యం పెరిగిందని, ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కడప జిల్లా సంతకాల సేకరణలో ముందుండడం సంతోషదగ్గ విషయమని తెలియచేసారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో అత్యధిక సంతకాలు సేకరించి, ప్రజల సమస్యలను తెలుసుకుని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన తీరు ప్రశంసనీయం అని తెలిపారు. ఇర్ఫాన్ బాషను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోని నియోజకవర్గం ఇంచార్జులను, మండల అధ్యక్షులకు, పట్టణ అధ్యక్షులకు, అనుభంద విభాగల అధ్యక్షులకు, వివిధ పదువుల్లో ఉన్నవారాయికి, జిల్లాలోని నాయకులకు, కార్యకర్తలకు ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలియచేసారు. ప్రజలకు ఓటు హక్కు విలువను గుర్తు చేస్తూ, ఓటు చోరీని అడ్డుకోవడంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కీలక పాత్ర పోషించారు. రాబోయే కాలంలో కూడా కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచి, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరుస్తుంది. దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్న లక్ష్యంతో, వై ఎస్ షర్మిలని ముఖ్యమంత్రిని చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త ప్రజల్లో చైతన్యం రేపుతూ, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలి అని పేర్కొన్నారు.

# కృత్రిమ మేధతో విద్యలో నూతన ఆవిష్కరణలు

– సైన్స్ క్లబ్ అధ్యక్షులు వి. వంశీ కృష్ణ

**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** సర్ సి. వి. రామన్ సైన్స్ క్లబ్, ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వై. వి. యస్. మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రొద్దుటూరులో సైన్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వంశీ కృష్ణ ( ఎంఈఓ – 2, చాపాడు) మాట్లాడుతూ, "సైన్స్ అభివృద్ధికి కృతిమ మేధ అన్ని సబ్జెక్టులకూ ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. క్లబ్ గౌరవాధ్యక్షులు గోపినాథ్ రెడ్డి, విజయ భాస్కర్ (ప్రధానోపాధ్యాయులు) మాట్లాడుతూ, ఎఐ సాంకేతికత విద్యా రంగానికి మేలుచేస్తోందని వివరించారు. రవి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు కృత్రిమ మేధ సాయంతో బోధనలో సృజనాత్మక మార్పులు తీసుకురావాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ డా. పి.వి. కృష్ణా రెడ్డి, సీనియర్ లెక్చరర్ (బోటనీ), ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు, గామా యాప్, చాట్‌జిపిటి, విజిల్ ఏ. ఐ వంటి యాప్‌ల ద్వారా కృత్రిమ మేధను వినియోగించి బోధనను మరింత సులభంగా, అర్థవంతంగా చేయడం పై సమగ్ర అవగాహన కల్పించారు. సైన్స్ క్లబ్ సెక్రటరీ బి. అల్లా బక్ష్ మాట్లాడుతూ, "సైన్స్ క్లబ్ కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో




వినియోగించుకుని, ఏ. ఐ ఫలితాలను విద్యార్థులకు అందించాలి అని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులతో పాటు ఇతర సబ్జెక్టుల ఉపాధ్యాయులూ పాల్గొని బోధనలో ఎఐ వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. మొత్తం 50 మంది ఉపాధ్యాయులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మట్కా బీటర్ అరెస్ట్ మట్కా ఆడేవారికి పోలీసుల అవగాహన కౌన్సిలింగ్




**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ సీఐ ఎం. నాగభూషణ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూర్ రూరల్ ఎస్సై అరుణ్ రెడ్డి మట్కా పై ప్రత్యేక దృష్టి సారించి,రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రిలియన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా టీ డెన్ అను టీ షాప్ నడుపుతున్న వడ్ల లక్ష్మీనారాయణ అను వ్యక్తి చాలా రోజులుగా టీ షాప్ ముసుగులో మట్కా నిర్వహిస్తుండగా అరెస్ట్ చేసి 8,250/- రూపాయలు డబ్బు,మట్కా స్లిప్పులు మరియు అతని సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడమైనది. మట్కా నిర్వాహకుడు వాగ్మూలం మేరకు అతని వద్ద మట్కా ఆడిన వారిని గుర్తించి,వారిని కూడా స్టేషన్‌కు పిలిపించి వారికి సీఐ గారు గట్టిగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా మట్కా వంటి అక్రమ కార్యకలాపాల దుష్ప్రభావం, కుటుంబాల ఆర్థిక నాశనం గురించి,మట్కా జూదం ఆడేవారికి చెప్పడమే కాకుండా ఇంకోసారి మట్కా ఆడుతూ పట్టుబడితే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుంటాం అని సీఐ నాగభూషణ్ హెచ్చరించారు.

## వృక్ష యజ్ఞం ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ కార్యక్రమం




**ఆళ్లగడ్డ నవంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలంలోని దేవరాయపురం గ్రామం లోని రామాలయం ఆవరణలో ఆదివారం సాయంత్రం వృక్షయజ్ఞం సేవాసమితి ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. వృక్ష యజ్ఞం సేవా సమితి వ్యవస్థాపకురాలు లావణ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గుడి ఆవరణలో మొక్కలను నాటారు. తులసి, ఉసిరి, కానుగ, రావి తదితరు చెట్లను నాటి ఎరువులు వేశారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు లావణ్య మాట్లాడుతూ .. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం మొక్కలు నాటడం ద్వారా నివారణ అవుతుందని ఆమె వివరించారు. అనంతరం గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైనేజీల్లో ముమ్మరంగా పూడికతీత పనులు ఈవో అశ్విని కుమార్



**శిరివెళ్ల నవంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీలలో గల డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు ముమ్మరంగా చేపట్టినట్లు సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈఓ అశ్విని కుమార్ తెలిపారు. గత పది రోజుల నుండి కొనసాగుతున్న డ్రైనేజీ పూడిక తీత పనులు పారిశుద్ధ్య కార్మికులు చేయలేని ప్రదేశాలలో జెసిబి ద్వారా చేసినట్లు ఈఓ అశ్విని కుమార్ తెలిపారు. ఆదివారం ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్నటువంటి డ్రెయినేజీ కాలువల్లో జరిగాయన్నారు. డ్రెయినేజీ కాలువల్లో రాళ్ళు మట్టి చెత్త చెదారం పేరుకుపోవడం వల్ల ప్రోక్లైన్ జేసిబితో తొలగించామని ఎంతో కాలంగా డ్రైయిన్లలో దట్టంగా పేరుకుపోయిన మట్టి పూడికను బయటికి తీసి ట్రాక్టర్లలో పూడిక మట్టిని డంపు యార్డు కు తరలించామన్నారు. డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు పేపర్లు ఇతర వ్యర్థ పదార్థాలు వస్తువులను వేయకుండా గ్రామపంచాయతీకి సహకరించాలని పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ నివాస ప్రాంతాలలో గాని సమీపంలో గాని మురికి నీటి నిలువలు లేకుండా తగిన జాగ్రత్తలు వహించాలని అశ్విని కుమార్ సూచించారు.

## జిన్నూరు శివాలయం లో లక్ష పత్రి పూజ, సూర్య నమస్కారములు.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 9.** పాలకొల్లు నియోజకవర్గం పరిధి లోని జిన్నూరులో వెంచేసియున్న శ్రీ చెన్నమలేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం లక్ష పత్రి పూజ, సంకష్టహర చతుర్దశి సూర్యనారాయణ స్వామి వారికి సూర్య నమస్కారాల కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. స్థానిక భక్తులు, మహిళలు స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గం చైర్మన్ ఆచంట సూర్యనారాయణ ట్రస్టీలు కుక్కల వరాహా లక్ష్మి, యింటి శరత్ బాబు దొమ్మేటి శ్రీదేవి బూర్ల శ్రీపద్మ నడివింటి రమాదేవి చెల్లబోయిన సత్యవతి చీపురపల్లి లలిత చొప్పల రాజామణి యోగానందం శ్రీ శివ సుబ్రహ్మణ్యంలు పూజా కార్యక్రమాలలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## గొర్రెలు దొంగతనం కేసులు ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



రాజశ్రీ అనంతరం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు మరియు గుంతకల్లు వారి ఉత్తర్వులు మేరకు గుత్తి పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ అయిన అశీ :250/2025 బ/ం 303(2)లో కేసులో రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు గుత్తి పోలీస్ స్టేషన్ సిఐ రామ రావు మరియు ఎస్ఐ కె.సురేష్ మరియు సిబ్బంది తో 09:11:2025 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు గుత్తి ఫోర్ట్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న బయలు ప్లాట్స్ నందు క్రింది తెలిపిన ముద్దాయిలు 1.పెనుకొండ నారాయణ 68 పెద్ద రంగన్న , టీ.కొత్తపల్లి, ఏరుకుల కులం, గ్రామం, గుత్తి మండలం. 2.పెనుకొండ శ్రీనివాసులు 53 సం, లేట్ వెంకటన్న , ఎరుకుల కులం, టీ.కొత్తపల్లి గ్రామం.గుత్తి మండలం అనువారు 16 గొర్రెలను, పెట్టుకుని ఉండగా వారిని పట్టుకొని అరెస్టు చేసి ,వారి వద్ద నుండి 16 గొర్రెలను, వాటి విలువ సుమారుగా 1,92, 0000/ లను స్వాధీనం చేసుకోవడం జరిగినది.

## అఖిల భారత రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామ మరియు జిల్లా కమిటీ ఎన్నిక



**శిరివెళ్ల నవంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం చింతకుంట్ల గ్రామం మరియు ఓబులంపల్లి గ్రామంలో జరిగినటువంటి గ్రామ కమిటీ మరియు జిల్లా కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని రాయలసీమ ఇంచార్జ్ నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ ఇన్చార్జ్ అయినటువంటి సి. నాగేంద్ర మాట్లాడుతూ రజకులపై జరుగుతున్నటువంటి దాడులు అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నటువంటి కాంట్రాక్టు ఉద్యోగాలు మరియు ముఖ్యంగా ఎస్సీ సాధన కోసం డిమాండ్ చేస్తూ ఈ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు బాలుడు రజక అలాగే జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటాద్రి జిల్లా మహిళా అధ్యక్షురాలు కోటపాడు లింగమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సి. ఆది నరసింహుడు, ఆళ్లగడ్డ మండలం ఉపాధ్యక్షుడు సి. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న ప్రమాద బీమా నగదు పంపిణీ కార్యక్రమ



**దుత్తలూరు నవంబర్ 9( ప్రజా జ్యోతి ప్రతినిధి) డి. ప్రసాద్** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కలిగి ఇటీవల మృతి చెందిన కుటుంబానికి ప్రమాద బీమా నగదును తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం అందజేశారు. తెదేపా సభ్యత్వం కలిగిన వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో దుత్తలూరు మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండేలా గురువారెడ్డి మరియు నర్రవాడ మాజీ సర్పంచ్ మల్లంపాటి గురవయ్య నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని నర్రవాడ గ్రామానికి చెందిన సవరం వెంగయ్య మృతిచెందగా నామిని అయినటువంటి ఆయన భార్య సవరం లక్ష్మమ్మ కు రూ.5లక్షలు అందజేశారు కార్యక్రమంలో మాదాల తిమ్మయ్య ధారపనేని చెన్నకేశవులు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ నవంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ని ఎమ్మెల్యే అఖిల ప్రియ ఆదివారం దర్శించుకోవడం జరిగింది. అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకుడు పూర్ణకుంభంతో అఖిల ప్రియకు స్వాగతం పలికి స్వామివారికి ఎమ్మెల్యే అఖిల ప్రియ చేత ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## 80మంది విద్యార్థులకు యన్ అర్ ఐ స్కాలర్ షిప్ లు పంపిణీ చేసిన మంత్రి నిమ్మల.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 9.** ఆల్ ఇండియా తెలగ బలిజ కాపు సంఘం, మన అమెరికన్ తెలుగు అసోసియేషన్, శ్రీ కృష్ణ దేవరాయ కాపు, తెలగ, బలిజ సంక్షేమ సంఘం పాలకొల్లు వారి సంయుక్త నిర్వహణలో పాలకొల్లు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కల్యాణ మండపం లో కాపు విద్యార్థులకు యన్ అర్ ఐ స్కాలర్ షిప్ లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంబీఏ, ఎమ్ సి ఎ, ఎమ్ టెక్ చదువుతున్న 80మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 150 డాలర్ల వంతున స్కాలర్షిప్ లను రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సాహిస్తూ మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ స్కాలర్ షిప్ లను అందించటం అభినందనీయమన్నారు. అసోసియేషన్ డైరెక్టర్ అల్లు పీర్ల స్వామి ని మంత్రి నిమ్మల రామానాయుడు సన్మానించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు నేషనల్ రాయల్ క్లబ్ అధ్యక్షులు చినమిల్లి సత్యనారాయణ రావు పాలకొల్లు కాపు సంఘం అధ్యక్షులు బోణం నరసయ్య అద్దేపల్లి శ్రీ రావు పి వినాయక స్వామి(యు యస్ ఎ) వంగా నర్సింహారావు బోనం నారాయణ రావు కొట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాస వేడుకలు.



**రుద్రవరం నవంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** మండల కేంద్రం రుద్రవరం సమీపంలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ గుట్టకొండ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం, కార్తీక కృష్ణ పక్ష పంచమి తిథిని పురస్కరించుకుని ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పుట్టమన్ను శివలింగాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో, మహిళలు తొలుత పుట్టకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ఆ పవిత్రమైన మట్టిని సేకరించారు. అనంతరం భక్తులు ఆ పుట్టమన్నుతో చిన్న చిన్న శివలింగాలను తయారు చేసి, వాటిని శివలింగం ఆకారంలో అమర్చి ప్రత్యేక పూజలు చేసి, తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. పుట్టమన్ను శివలింగాల పూజానంతరం, భక్తులు ఉత్సాహంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం నిర్వహించగా, అలాగే అమ్మవారికి వడిబియ్యం సమర్పణ మరియు అన్నదానం కార్యక్రమాలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నల్లగట్ల వెంకటేశ్వర్లు, పసుపుల వీరయ్య, కృష్ణం లోకేష్, ఎల్లంపల్లి చంద్ర, కానాల నరసింహులు, మౌలాలి రెడ్డి, మేడ భరత్ కుమార్, లింగం వెంకటరంగనాయకులు, నల్లగట్ల వెంకట సత్యనారాయణ, పెరుమాళ్ళ నరసింహయ్య, కేసి నరసింహులు తదితరులతో పాటు రుద్రవరం మరియు మండలం పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు, భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి.

# 2027లో జగన్ పాదయాత్రకు సన్నద్ధం

పాదయాత్రలో అభ్యర్థులు ప్రకటన

**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జగన్మోహన్ రెడ్డి వ్యూహం మార్చారా? 2029 ఎన్నికల్లో కొత్త ప్రయోగం చేయనున్నారా? దాదాపు సీనియర్లను పక్కన పెడతారా? యువతకు ప్రాధాన్యమిస్తారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల విద్యార్థి విభాగం నేతలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు జగన్మోహన్ రెడ్డి. అంతకుముందు యువజన విభాగం ప్రతినిధులతో కూడా చర్చించారు. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో విస్తృత అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. అయితే ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో యువతకు అవకాశం కల్పించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంతర్గత సర్వే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో దాదాపు 50 శాతం నియోజకవర్గాలను యువతకు కేటాయిస్తారని సమాచారం. ఇప్పటికే దీనిపై సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2029 ఎన్నికల్లో కూటమి దూకుడుకు కళ్లెం వేయాలంటే సాహస నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జగన్మోహన్ రెడ్డి అభిప్రాయపడుతున్నట్లు సమాచారం.

**వికటించిన ప్రయోగాలు..**

మొన్నటి ఎన్నికల్లో ప్రయోగాలు చేశారు జగన్మోహన్ రెడ్డి. దాదాపు 80 చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చి వేరే నియోజకవర్గాల బాధ్యతలను అప్పగించారు. అటు నుంచి ఇటు నేతలను మార్చారు. ఆ ప్రయోగం సైతం వికటించింది. దారుణ పరాజయం ఎదురైంది. అలాగే చాలామంది నేతలు తమ వారసులను బరిలో దించాలని చూశారు. అధినేత జగన్మోహన్ రెడ్డిని కోరారు. కానీ జగన్మోహన్ రెడ్డి కొందరికే అనుమతించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి, పేర్ని నాని కుమారుడు కిట్టు లాంటి వారికే మాత్రం చాన్స్ ఇచ్చారు. ధర్మాన సోదరులు, తమ్మినేని వంటి వారికి అవకాశం కల్పించలేదు. వారి వారసులను బరిలో దించుతామంటే చాన్స్ ఇవ్వలేదు. కానీ ఎన్నికల్లో మాత్రం నేతల వారసులకు తప్పకుండా అవకాశం కల్పించాల్సి ఉంటుంది. అందుకే జగన్మోహన్ రెడ్డి యువత అంటూ కొత్త పల్లవి అందుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దాదాపు 50 మంది వరకు నాయకులు తమ వారసులకు టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. మరి కొన్ని నియోజకవర్గాల్లో కొత్త యువకులు తెరపైకి వస్తున్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి 50 శాతం యువతకు టికెట్లు అని ప్రకటనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**కొనసాగుతున్న సర్వేలు..**

అయితే జగన్మోహన్ రెడ్డి నేరుగా యువతకు ఇప్పట్లో ఛాన్స్ ఇచ్చే అవకాశం లేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సర్వేలు కొనసాగుతున్నాయి. ఎవరికి అవకాశం ఇస్తాను అనుకుంటున్నారో..వారిపై నివేదిక తెప్పించుకుంటున్నారు. వారికి సర్వే ఫలితాలు అనుకూలంగా వస్తే నియోజకవర్గం బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధపడుతున్నారు. 2027లో పాదయాత్రకు సన్నద్ధం అవుతున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇలా ఎంపిక చేసిన యువతకు పాదయాత్ర నిర్వహణ బాధ్యతను అప్పగిస్తారు. అందులో సక్సెస్ అయితే అప్పటికప్పుడు ఆ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటన చేస్తారు. అందుకే జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ యువతతో పాటు విద్యార్థులకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నారు. ఓ 50 మంది నేతలు తమ వారసులకు టిక్కెట్లు ఇవ్వాలని గత ఎన్నికల్లోనే కోరారు. అటు ఇటుగా మరి కొంతమందికి టికెట్లు ఇస్తే 50 శాతానికి చేరుకుంటుంది. తద్వారా యువతతో పాటు విద్యార్థులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ చేసేందుకు అవకాశం ఉంటుంది. అయితే ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డి గుణపాఠాలు



నేర్చుకోలేదు. వైసిపి హయాంలోనే విశాఖకు డేటా సెంటర్ వచ్చిందని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలివచ్చాయని చెబుతున్నారు. దానిపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని విద్యార్థి సంఘాల నేతలతో పాటు పార్టీ యువజన విభాగాల ప్రతినిధులను సూచిస్తున్నారు. అయితే ఇది ఎంత మాత్రం వర్కౌట్ కాదు. ఇలాంటివి మానుకొని ప్రజా సమస్యలతో పాటు ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేస్తేనే ప్రజలు గుర్తించేది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటేనే చాలామంది నేతలు ఉన్నారు. వారిని కాదని యువతకు అవకాశం ఇస్తే వారు ఊరుకుంటారా? లేదా? అన్నది చూడాలి.

# ఆళ్లగడ్డలో చేపట్టిన నియోజకవర్గ బలిజ సంఘీయుల కార్తిక మాస వనభోజనం విజయవంతం..






**ఆళ్లగడ్డ నవంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** – లిహక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని బలిజ కులస్తుల పిలుపు ఆళ్లగడ్డ పట్టణంలోని కాశింతల క్షేత్రంలో ఆదివారం చేపట్టిన నియోజకవర్గ బలిజ సంఘీయుల కార్తిక మాస వనభోజనం విజయవంతమయ్యిందని బలిజ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి బలిజ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీకృష్ణదేవరాయలు చరిత్రను రచించారని కుల సంఘాల గురించి కూడా ప్రతి విషయాన్ని విపులంగా ప్రసంగించారు. హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని బలిజ కులస్తులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బలిజలకు నామినేట్ పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐక్యమత్తంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటులో ఇతర వర్గాలతో పాటు అత్యధిక శాతం బలిజలు కూటమి ప్రభుత్వానికి గత ఎలక్షన్లో అండగా నిలబడ్డారని అలాంటి వర్గానికి ప్రభుత్వంలో న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధూపం అభిమన్యుడు, ఆళ్లగడ్డ బలిజ సంఘం అధ్యక్షులు నల్లగట్ల బాలుడు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎం వి ప్రసాద్, అర్జీగారి నరసింహుడు( రిటైర్డ్ ఆర్మీ), రామిశెట్టి వీరభద్రుడు, అడ్వకేట్ సుబ్బరామిరెడ్డి , మైలేరి మల్లయ్య, ఆవుల రాంపుల్లయ్య, ఆకుల చిన్న వెంకటసుబ్బయ్య, ప్రవీణ్ కుమార్, కొల్లం పుల్లయ్య, గుత్తి నరసింహుడు, ముడిమెల నాగరాజు, బొప్పాయి శ్రీనివాసులు, రాందాసు, సిద్ధి నారాయణ, నీలి రామారావు, జిల్లా సుబ్బరాయుడు,పడకండ్ల మద్దిలేటి, మైలారు శ్రీనివాసులు, అర్జీగారి శీను, గూబగుండం ఆంజనేయులు, నల్లగట్ల పవన్, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, పాంపల్లె శ్రీకాంత్, జింకా రామస్వామి, నల్లవాగుపల్లె శ్రీకాంత్, దేవా ఆంజనేయులు, బావికాడి గుర్రప్ప , చైతన్య కొండలరావు , మంగమ్మగారి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజను కోసం మరో ఉద్యమం....

**ఉదయగిరి నవంబర్ 9(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరిని రెవెన్యూ డివిజను ఏర్పాటు చేయాలని కోరుతూ ఉద్యమాన్ని ఉధృత పర్చాలని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం ఉదయగిరిలోని ఐటిఐ కళాశాలలో జరిగిన ఉద్యమ కమిటీ సమావేశంలో అధ్యక్షుడు కె. వేణుగోపాల్ మాట్లాడారు. ఈ నెల 13 న ఉదయగిరి పట్టణంలో ర్యాలీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఉదయగిరిలో రెవెన్యూ డివిజను ఏర్పాటు ఆవశ్యకతను ప్రజల ముందు పెట్టేందుకు సన్నద్ధ మవుతున్నామని జిల్లా వేణుగోపాల్ వెల్లడించారు. గత ఆరేళ్లుగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని ముందుగా ఉదయగిరి రెవెన్యూ డివిజను ఏర్పడైతే ముందుముందు ఇదే జిల్లాగా అభివృద్ధి చెందే అవకాశముంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పడనున్నాయని, ప్రజలు ఉద్యమించి రెవెన్యూ డివిజను కోరితే ప్రభుత్వ తమ డిమాండును నెరవేర్చక తప్పదన్నారు. ఇప్పటికే అనేక సార్లు తమ డిమాండును వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రభుత్వానికి తెలియపర్చామని చెప్పారు. ప్రజాభిప్రాయానికి ఏ ప్రభుత్వమైనా తలవంచక తప్పదన్నారు. ఈ నెల 13 న స్థానిక బస్టాండులో బహిరంగ సభ అంతకు ముందు ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు దస్తగిరి అహమద్ ఖాదర్ భాషా వివిధ పార్టీల నాయకులు భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి బాలకృష్ణరెడ్డి జాషువా సోమిరెడ్డి షంషీర్




వివిధ స్వచందసంస్థల ప్రతినిధులు జీలానిభాష షబ్బీర్ చెన్నకేశవ రావు శ్రీను రంతుజాని రామిరెడ్డి ఎస్దాని ఖాజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు ఆర్ సి ఎం నూతన విచారణ కర్తకు కిర్లంపూడిలో అపూర్వ స్వాగతం.

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ప్రత్తిపాడు ఆర్ సి ఎం, నూతన విచారణ కర్తగా నియమితులైన రెవరెండ్ ఫాదర్ ఓమ్మి మోహన్ ప్రసాద్ కు మండల కేంద్రమైన కిర్లంపూడి ఆర్ సి ఎం చర్చి సంఘస్తులు ఆదివారం అపూర్వ స్వాగతం పలికారు. ప్రత్తిపాడు విచారణ కర్తగా పనిచేసిన రెవరెండ్ ఫాదర్ కె చిన్నప్ప కిర్లంపూడిలో ఆర్ సి ఎం, నూతన దేవాలయం నిర్మాణానికి ఎంతో కృషి చేసి ఇటీవల బదిలీపై విజయనగరం జిల్లా పెంటపాడు వెళ్లడంతో రోమన్ క్యాథలిక్ పెద్దలు బొబ్బిలిలో విచారణ కర్తగా పనిచేస్తున్న రెవరెండ్ ఫాదర్ ఓమ్మి మోహన్ ప్రసాద్ ను ప్రత్తిపాడు బదిలీ చేశారు. దీంతో ప్రతిపాడులో అనుబంధంగా ఉన్న కిర్లంపూడి ఆర్ సి ఎం నూతనం దేవాలయానికి తొలిసారిగా విచ్చేయడంతో చర్చి వీధిలో ఉన్న ఆర్.సి.యం శిలా తోరణం దగ్గర నుండి సంఘ పెద్దలు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో సంఘస్తులు పాల్గొని చర్చి వరకు పూలాభిషేకాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చర్చిలో తొలి ఆదివారం మోహన్ ప్రసాద్ అందించిన దైవ సందేశం సంఘస్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు అధిక సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సంఘ పెద్దలు మాట్లాడుతూ రెవరెండ్ ఫాదర్ ఓమ్మి మోహన్ ప్రసాద్ ప్రత్తిపాడు నూతన విచారణ కర్తగా నియమితులై తొలిసారిగా కిర్లంపూడి ఆర్సీఎం చర్చిలో అడుగుపెట్టడం ఎంతో



ఆనందంగా ఉందన్నారు. ఆయన ఆధ్వర్యంలో సంఘం మరింత బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## ఉమా కామేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా రుద్రాభిషేకం




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్** :ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో వంశధార నది తీరాన వెలసియున్న శ్రీ ఉమా కామేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి కార్తీక మాసం సందర్భంగా ఆదివారం ఆలయ అర్చకులు గంగవరపు వాసుదేవ శర్మ, గంగవరపు ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. క్షీరాభిషేకం పంచామృతా భిషేకం, నారి కళాభిషేకం ,సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి సహస్ర బిల్వార్చన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ముక్కలు చెల్లించుకున్నారు.

## మైలవరం డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో మొదటి విజేతగా శ్రీ శ్రీ హైస్కూల్ విజయం




**జి.కొండూరు:(అక్టోబర్ 09 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు)**:ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు లో టమాటా మార్కెట్ సెంటర్ వద్ద నెలకొని ఉన్న శ్రీ శ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ కొల్లు కిరణ్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ...... మైలవరం డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో శ్రీ శ్రీ హై స్కూల్ విద్యార్థినీ- విద్యార్థులు పాల్గొనడం జరిగిందని, ఈ ఆటల పోటీల్లో మొదటి విజేతగా శ్రీ శ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు గెలుపొందడం ఆనందదాయకం అన్నారు. అలాగే ఈ ఆటల పోటీల్లో శ్రీ శ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ తరుపున గెలుపొందిన విద్యార్థినీ,విద్యార్థులకు కొల్లు కిరణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మందుబాబులకు అడ్డాగా మారిన అహోబిలం హై స్కూల్ మైదానం.



**ఆళ్లగడ్డ నవంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం దిగువ అహోబిలం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని మైదానంలో మందుబాబులు పగలు రాత్రి తేడా లేకుండా మద్యం సేవిస్తుండడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాక్షాత్తు చదువుల తల్లి నిలయం అయిన విద్యాలయంలో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. ఓపెన్ డ్రింకింగ్ పై ఒకవైపు పోలీసులు చర్యలు తీసుకుంటున్న ఫలితం శూన్యం. గతంలో డ్రోన్ ల ద్వారా పోలీసులు నిఘా ఉంచడంతో ఓపెన్ డ్రింకింగ్ అదుపులోకి వచ్చినా.. ఇటీవల కాలంలో మళ్ళీ మందుబాబులు రెచ్చిపోతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలని అహోబిలం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఏఎన్ఎం కళ్యాణమండపం వద్ద ప్రమాదకరంగా మారిన రోడ్డు..

పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు...



**పొదలకూరు నవంబర్ 9(ప్రజా జ్యోతి న్యూస్)** పొదలకూరు నుండి నెల్లూరు వెళ్లే మెయిన్ రోడ్ ఏఎన్ఎం కళ్యాణ మండపం వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు దెబ్బతిని అధ్వానంగా మారింది. రాకపోకలు ఎక్కువ కావడంతో రోడ్డు కుంగిపోయి మోకాళ్ల లోతులు గుంతలుగా మారాయి. వర్షాలు తగ్గి చాలా రోజులైనప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు ఈ దుస్థితిని చూస్తూ వెళు తున్నారే తప్ప, పట్టించుకోకపోవడం దారుణం. ఆ రూట్లో ప్రజాప్రతినిధులు నిత్యం వస్తూ, పోతూ ఉంటారు. వారు కూడా పట్టించుకోవడం లేదు. ఆ రూట్ లో కొత్తగా వెళ్లే ద్విచక్ర వాహనదారులు అక్కడ పడి లేచిపోతున్నారు. అక్కడ ప్రాణాలు పోకముందే ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. స్కూటీ లో వెళుతున్న ఓ వ్యక్తి ఆ గుంతల్లో ఆదివారం ఉదయం పడిపోయాడు అతన్ని బిజెపి నాయకులు లేపి, ధైర్యం చెప్పి పంపారు.

## మరుపూరు వద్ద...సోమిరెడ్డి చేతుల మీదుగా పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం...



**పొదలకూరు నవంబర్ 9(ప్రజా జ్యోతి న్యూస్)** పొదలకూరు మండలం లోని మరుపూరు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ఆదివారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సోమిరెడ్డికి గ్రామ నాయకులు కలిచేటి ప్రభాకర్ రెడ్డి, కలిచేటి శ్రీనివాసులు రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వాహకులు సోమిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ పెట్రోల్ బంకు వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అక్కెం సుధాకర్ రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు యత్తపు వెంకటరెడ్డి, టిడిపి నాయకులు వెన్నపూస శ్రీనివాసులు రెడ్డి, వెన్నపూస వెంకట రమణారెడ్డి, కండే నరసయ్య, ఆర్యవైశ్య నాయకులు గుర్రం మీరా మధు, పిన్నెల ప్రభాకర్, గ్రామ నాయకులు బత్తల శేషు రెడ్డి, బత్తల హరేందర్ రెడ్డి, అంతటి పెంచల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమిపాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేఖత

**పేదల ఆరోగ్య హక్కుల కోసం వైఎస్ఆర్ సిపి సమరభేరీ**
**కార్యకర్తలకష్ట నష్టాలలో ఎల్లవేళలా తోడుగా వుంటాం**
**సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం**
**లక్కిరెడ్డిపల్లె మండలం లోని పందిళ్ళపల్లె గ్రామ ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 09 ప్రజా జ్యోతి** కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లె మండలంలోని పందిళ్ళపల్లె గ్రామ ప్రజలు ,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డయ్య, మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

**వైఎస్ కుటుంభం హయాంలోనే రాయచోటి ప్రాంతంలో శాశ్విత అభివృద్ధి పనులు**

రాయచోటి ప్రాంతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలోనూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయంలోనూ శాశ్విత అభివృద్ధి పనులు జరిగాయన్నారు. వెలిగల్లు, శ్రీనివాస పురం,జరికోన ప్రాజెక్ట్ లు,రాయచోటికి రింగ్ రోడ్డు, పట్టణానికి శాశ్విత త్రాగునీటి పరిష్కారం,జిల్లా కేంద్రం చేయడం, అన్ని గ్రామాలలో గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్ ల నిర్మాణాలు జరిగా యన్నారు. ఏకకాలంలోనే 1.40 లక్షల శాశ్విత సచివాలయాల ఉద్యోగాలును కల్పించిన చరిత్ర జగన్ ది అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ఆరోగ్యశ్రీ తదితర రంగాలను ప్రైవేట్ పరం చేయడానికి కుట్రలు పన్నుతున్నా రన్నారు.ఇలాంటి అభివృద్ధి పనులు చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన పనులు ఈ ప్రాంతంలో ఒక్కటైనా చేశారా అనిఅన్నారు. జగన్ హయాంలో కాలేటివాగు ప్రాజెక్ట్ పనులను నలభై శాతం మేర పనులు పూర్తయ్యాయన్నారు.ఈ పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

**ఎన్నికల హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వం**

కూటమి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు అందడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మభ్యపెట్టుచున్నారన్నారు.కూటమి పాలనలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ,అక్రమ మద్యం ఎక్కడా చూసినా దొరుకుతోందన్నారు. మద్యంద్వారా ప్రభుత్వం ఆదాయం పైనే దృష్టి పెట్టిందే కానీ ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించడం



లేదని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

**కూటమి పాలనలో నిరుద్యోగులు మోసపోయారు.. మహిళల విశ్వాసాన్ని వంచించారు**

ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న హామీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయికీ రూపం ఇవ్వలేదన్నారు.చదువు పూర్తయిన యువత పెద్ద ఆశలతో ఓటు వేసారు కానీ కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తును , ఆశలను అడియాశలును చేస్తోందన్నారు.18 ఏళ్ళ నిండిన ప్రతి మహిళకు నెలకు రూ1500/- ఇస్తామన్నారు. మహిళల విశ్వాసాన్ని వంచించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు.

**ఒక కొత్త పెన్షన్ లేదు ఒక్క పక్కా గృహం మంజూరు కాలేదు**

కూటమి ప్రభుత్వ పాలనలో స్పౌజ్ పెన్షన్లు మినహా ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. వికలాంగుల పెన్షన్లలో కూడా సదరం పేరుతో కోతలు వేస్తుండడం అన్యాయ మన్నారు.ఒక్క నూతన పక్కా గృహం కూడా మంజూరు కాలేదన్నారు.జగన్ హయాంలో నియోజక వర్గ వ్యాప్తంగా 20 వేల పక్కా గృహాలు మంజూరు చేయించి,95 జగనన్న కాలనీలును నిర్మింపచేసామని ఆయన గుర్తు చేశారు.

**గత జగన్ ప్రభుత్వంలో6500 కు పైగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులను అందించాం**

నియోజక వర్గంలో 6500కు పైగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులను (ట్రాన్స్ ఫార్మర్లు)ను గత జగన్ ప్రభుత్వంలో అందించా మన్నారు. నియోజక వర్గంలో ఎక్కడా లో ఓల్టేజీ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందివ్వ గలిగామన్నారు.

**కార్యకర్తలు పార్టీ స్థంభాలు.. అన్యాయం జరిగితే సహించం..**

పార్టీ కార్యకర్తల పట్ల ఎల్లవేళలా భరోసా ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తల సమస్యల విషయంలో రాజీకి అవకాశమే లేదన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే, పార్టీ పూర్తిగా వారి వెనుక నిలుస్తుందని స్పష్టం చేశారు. పార్టీ కమిటీల బలోపేతానికి దిశానిర్దేశం చేస్తూ, అన్ని సామాజిక వర్గాల కమిటీలను బలోపేతం చేయాలని, త్వరలోనే వారికి గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు.

**పార్టీ కమిటీలను బలోపేతం చేయాలి**

పార్టీ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. యువత, విద్యార్థి, మహిళ, ఎస్ సి,ఎస్ టి,బిసి,మైనారిటీ, సోషియల్ మీడియా తదితర విభాగాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు.

**ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే ప్రయత్నం దుర్మార్గం: వైఎస్సార్‌సీపీ హిందూపురం పరిశీలకులు**



**రమేష్ కుమార్ రెడ్డి**

ప్రజల ఆరోగ్య హక్కును వ్యాపారంగా మలచే కూటమి ప్రభుత్వ యత్నాలు దుర్మార్గమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దూరదృష్టితో స్థాపించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు రాష్ట్రంలోని అనేక పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి ప్రజాహిత సంస్థలను ప్రైవేటు వర్గాలకు అప్పగించాలని ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజావ్యతిరేక దురాలోచన" అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకునేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ఉద్యమం ప్రారంభించబోతున్నదని వెల్లడించారు. ప్రజలే అసలైన తీర్పరులు. కోటి మంది సంతకాల రూపంలో ప్రజాభిప్రాయాన్ని గవర్నర్‌కు అందజేస్తాం. ఆరోగ్య రంగం మీద వ్యాపార దృష్టి కాదు, సేవా దృష్టి ఉండాలని రమేష్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తన ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క మెడికల్ కళాశాల కూడా తెచ్చుకోలేక పోయిన చంద్రబాబు నాయుడు, ఇప్పుడు జగన్ వేసిన అభివృద్ధి బాటను అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. కోవిడ్ సంక్షోభం మధ్యలో కూడా మూడు సంవత్సరాల వ్యవధిలోనే 17 మెడికల్ కళాశాలలు ప్రారంభించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికే చెందుతుందని గుర్తు చేశారు.

**ఆత్మీయ,ప్రేమానురాగాలతో పేరుపేరునా పలుక రిస్తూ ప్రజలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి,రమేష్ కుమార్ రెడ్డి లు**

ఆత్మీయ,ప్రేమానురాగాలతో ప్రజలను,కార్యకర్తలు,నాయకులను శ్రీకాంత్ రెడ్డి,రమేష్ కుమార్ రెడ్డి లు పేరుపేరునా పలుకరిస్తూప్రజలతో మమేకమయ్యారు. శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి లకు ఘన స్వాగతం పందిళ్ళపల్లె కు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి లకు స్థానిక వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు,నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలు చల్లుతూ,బ్యాండు మేళాలతో,బాణసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీలు సర్పంచ్ లు మహేంద్ర బాబు, వెంకట నారాయణ రెడ్డి, ఎంపిటిసి లు జగన్ మోహన్ రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి బిసి యువ నాయకులు రమేష్, వైస్సార్సీపీ స్టేట్ యూత్ వింగ్ వినయ్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మల్ రెడ్డి, నారాయణరెడ్డి, జై చంద్ర రెడ్డి, లక్ష్మిరెడ్డి, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఊరువాడ కదిలిన క్షత్రియ సోదర సోదరీమణులు

**పులపుత్తూరులో జరిగిన కార్తీక క్షత్రియ వనభోజనానికి వేలాదిగా తరలివచ్చిన క్షత్రియులు**
**ఆత్మీయ కలయిక అదరహో**
**వేలాదిగా హాజరైన క్షత్రియ కుటుంబ సభ్యులు**
**అంబరాన్ని అంటిన సంబరాలు**
**ప్రత్యేక పూజలు అభిషేకాలు**
**రాజులు రాజకీయంలోనూ , రాజసంలోనూ ముందుండాలి**

**రాజంపేట నవంబర్ 09 ప్రజా జ్యోతి** ఇంత పెద్ద కుటుంబాన్ని ప్రతి క్షత్రియ సోదరుడు సద్వినియోపరుచుకోవాలి.ఒకరి కష్టంలో ఒకరు పాలుపంచుకోవాలి.పార్టీలతో పని లేకుండా క్షత్రియ కుటుంబసభ్యులందరూ క్షత్రియుల అభ్యున్నతికి కృషి చేయాలి క్షత్రియ ఆత్మీయ సమావేశానికి వేదికగా మారిన పులపుత్తూరు క్షత్రియ మిత్రుల వేడుకలతో క్షత్రియ పుత్తూరు గా మారిన వైనం పరస్పర క్షేమ సమాచారాలతో పెద్ద క్షత్రియ కుటుంబ వేడుకలుఅపూర్వ ఆతిథ్యం అందించిన నిర్వాహకులు



మన క్షత్రియ మన కుటుంబం అనేలా కార్యక్రమంఈ కార్యక్రమంలో క్షత్రియ సోదర ముఖ్య నాయకులుఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి. ఏపీడబ్ల్యూ ఓసీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు. బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రెసిడెంట్ నిషిదా రాజు. పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరాజు. క్షత్రియ వెల్ఫేర్ నెంబర్ వెంకటేశ్వరరాజు. రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి



జగన్మోహన్ రాజు. జనసేన జిల్లా నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు. క్షత్రియ సంఘం నాయకులు శరత్ రాజు, డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, చేజర్ల సుబ్బరామరాజు, రాజశేఖర్ రాజు, శివరామరాజు, వినోద్ రాజు, వెంకటేశ్వరరాజు, రవిరాజు, మహేశ్వర్ రాజు, చక్రధర్ రాజు, రమణ రాజు, సతీష్ రాజు, మల్లికార్జున రాజు, శివరాజు క్షత్రియ సోదర సోదరీమణులు బంధుమిత్రులు బంధువులు మహిళలు క్షత్రియ బంధువులు అందరూ పాల్గొనడం జరిగినది.

# వివాదంగా మారిన మైదుకూరు మండల టీచర్స్ విహార యాత్ర

**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు మండలంలో 20 మంది టీచర్లు గురుతర బాధ్యత మరిచి విలాసాలు విహారయాత్రలకు వెళ్లిన వైనం. విధులకు ఎగనామం పెట్టి విహారయాత్రకు వెళ్లడం పై విద్యార్థి సంఘాల తీవ్ర ఆగ్రహం. బుద్ధిగా ఉండాలని బోధించాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థుల చదువును గాలికి వదిలేయడం ఏంటని ప్రశ్నిస్తున్న ప్రజా సంఘాలు. ఒక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో 20 మంది టీచర్లు ఎగనామం పెడితే విద్యార్థుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్న ప్రజలు. విద్యాశాఖ అధికారి ఆదేశాల సైతం బేకాతరు చేయడంపై విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపాటు. 50 శాతానికి మించి ఉపాధ్యాయుల కు సెలవులు మంజూరు చేయకూడదన్న నిబంధనలు తుంగ లో తొక్కిన విద్యాశాఖ అధికారులు. మండల విద్యాశాఖ అధికారి పద్మలత నిబంధనలను బేఖాతరు చేశారంటూ పలు విద్యార్థి సంఘాలు మండిపాటు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలల ఉపాధ్యాయుడు సైతం టూర్




ఎలా వెళ్తారు అంటూ ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు. మైదుకూరు మండలంలో కొందరు ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యను గాలికి వదిలేసి సొంత వ్యాపకాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు అంటున్న ప్రజలు. అంత హడావిడిగా విహారయాత్రలకు వెళ్లాల్సిన అవసరం ఏంటని ప్రశ్నిస్తున్నా సంఘాలు. విహారయాత్రకు వెళ్లిన వారికి అనువుగా కార్తీక సోమవారాన్ని సెలవుగా ప్రకటించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు. ఈ సంఘటనపై విద్యాశాఖ డి ఈ ఓ ఉన్నతాధికారులకు, కలెక్టర్కు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాల నాయకులు.

## అహోబిలేసుని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.



**ఆళ్లగడ్డ నవంబర్ ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదివారం దర్శించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి, వేద పండితుల బృందం ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ప్రహ్లాద వరదస్వామి వారికి అష్టోత్తర శతనామార్చన, శ్రీ అమృతవల్లి అమ్మవారికి కుంకుమార్చన పూజలను నిర్వహించారు. అనంతరం రంగనాయక మంటపంలో అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనం పలికి శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రస్థాయి అండర్ 17 క్రికెట్ జట్టుకు ఎంపికైన విద్యార్థిని సి గౌతమి




**లక్కిరెడ్డిపల్లె నవంబర్ 09 ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి మండలం జాండ్రపల్లి ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి చదువుతున్న సి. గౌతమి అను విద్యార్థి శనివారం కడప పట్టణంలోని మునిసిపల్ గ్రౌండ్ నందు జిల్లాస్థాయి ఎంపికలో క్రికెట్ నందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అండర్ 17 క్రికెట్ పోటీలకు ఎంపిక అయినదని జాండ్రపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు సిద్దేశ్వరయ్య మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చక్రపాణి తెలిపారు రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి అండర్ 17 క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం పట్ల హర్షం వెళ్లబుచ్చారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధేశ్వరయ్య మరియు వ్యాయామ ఉపాధ్యాయులు చక్రపాణి మాట్లాడుతూ గౌతమి భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు విద్యార్థినికి పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు

## కడప పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన సినీ నటులు అలీ, సుమన్



**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** దర్గాకు విచ్చేసిన సినీ కమెడియన్ అలీ, ఆనాటి హీరో సుమన్ కు ఘనంగా స్వాగతం పలికిన దర్గా నిర్వాహకులు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన కమెడియన్ అలీ, సుమన్.

## వెంకటగారి పల్లెలో ఘనంగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ



**ప్రజాజ్యోతి, చింతకొమ్మదిన్నె ు నవంబర్ 9** చింతకొమ్మదిన్నె మండలం, కడప కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ వెంకటగారి పల్లెలో ఆదివారం రోజున రచ్చబండ మరియు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి సంతకాలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా, వైఎస్సార్ సిపి రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ సంతకాల సేకరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు.ప్రజల మోసపూరిత పాలనపై తీవ్ర విమర్శలు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రవీంద్రనాథ్ రెడ్డి గారు, "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఒక్క పథకం కూడా అమలులోకి రాలేదు. ఎన్నో హామీలతో ప్రజలను నమ్మించి చివరికి మోసం చేసింది," అని విమర్శించారు. అలాగే, జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కమీషన్ల కోసం ప్రైవేటుపరచాలనుకోవడం సరికాదని ప్రశ్నించారు. ప్రైవేటుపరమైతే సామాన్య ప్రజలకు వైద్య విద్య అందుబాటులో ఉండదని, కోట్లు ఖర్చు పెట్టకపోతే మెడికల్ సీట్లు సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ఏకమవ్వాలని పిలుపు వైద్య సేవలు సామాన్య ప్రజలకు చేరువగా ఉండేందుకు వైయస్ జగన్ ప్రారంభించిన సంకల్పాన్ని కాపాడేందుకు అందరూ ఏకమై నిలబడాలని పిలుపునిచ్చారు. "కమీషన్ల కోసం ప్రభుత్వ వనరులను తక్కువ ధరలకు ప్రైవేటులకు అప్పగించడం చంద్రబాబు చేస్తున్న దౌర్భాగ్యపు పని," అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రజలు కోటి సంతకాలతో తమ వ్యతిరేకతను స్పష్టం చేయాలని, అవసరమైతే ఉద్యమాల ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడాలని రవీంద్రనాథ్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో గూడ ప్రభాకర్ రెడ్డి, 17వ డివిజన్ ఇంచార్జ్ చదరహస రెడ్డి, బండి దీప్తి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మీ, ప్రసాద్ రెడ్డి, సుబ్బారాయుడు, సుధాకర రెడ్డి, సదానంద రెడ్డి తదితర నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో గుండెలు బాదుకుంటున్న మద్యం షాపుల యజమానులు

**వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి!**

**రాయచోటి నవంబర్ 09 ప్రజా జ్యోతి** అదేదో సినిమాలో బాలయ్య రణమాసరణమా? అన్నట్టుగా.మద్దతు ధర? మద్య నిషేధమా? అన్నది బాబు గారే తేల్చుకోవాలి! అని ఏపీ లో గుండెలు బాదుకుంటున్న మద్యం షాపులయజమానులు అని అన్నారు.20% లాభం వస్తుందని బాబు నమ్మబలికాడట కానీ ఇప్పుడు 13 శాతం , 9 శాతం మాత్రమే వీళ్లకు వస్తుందట !దీంతో ఇలా అయితే మద్యం షాపులను నడపలేమని , ప్రభుత్వమే తీసుకుని, గత ప్రభుత్వం మాదిరిగా ప్రభుత్వం ఆధీనంలోనే నడపాలని పలువురు మద్యం షాపుల యజమానులు వాపోతున్నారు .అయినా వీళ్ళ పిచ్చి గాని బాబు ఇచ్చిన మాటను ఎప్పుడైనా నిలబెట్టుకున్నాడా ? 20 శాతం లాభాలు వస్తాయని చెబితే ఊరికే ఎగేసుకొని టెండర్లు వేసేయడమేనా?వాస్తవానికి బాబు వచ్చాడంటే విద్య , వైద్యం, సేద్యం ఈ రంగాలు ఎలా పోయినా సరే గ్లాసులు గలగల లాడుతాయని , బెల్టు షాపులు ఊరూరా బ్రేక్ డాన్సులు చేస్తాయని , బార్లు భరతనాట్యం చేస్తాయని , మద్యం అమ్మకాలు ఊపు అందుకుంటాయని, ఇష్టారాజ్యంగా బెల్ట్ షాపులు , పరిమిట్ రూముల ద్వారా నచ్చిన రేట్లకు మద్యాన్ని అమ్ముకొని ఎక్కువ లాభాలు సాధించవచ్చని చాలామంది ఆశపడ్డారుఅందుకే ఎగబడి మద్యం షాపుల కొరకు టెండర్లు వేశారు.తాజాగా ఇప్పుడు .కల్తీ మద్యం వ్యవహారం బయటకు రావడంతో , మరొకవైపున బెల్టు షాపులపై ప్రజల్లో ఉద్యమం రావడంతోమందు బాబుల్లో ప్రాణభయం మొదలైంది.దీంతో అమ్మకాలు తగ్గాయి.ఇదైతే వాస్తవం!అదేదో సామెత చెప్పినట్టుగా "గుర్రం గుడ్డిదైనాదానాకి వెనుకాడదు" అన్నట్టుగా.."అమ్మకాలు తగ్గిన అయ్యవార్లకి ఇచ్చే మామూళ్ళు తగ్గవు" కదామరొకవైపున ప్రభుత్వానికి కట్టాల్సిన డబ్బులు తగ్గితే ప్రభుత్వం ఊరుకోదు!ఇవన్నీ కలిపి తడిసి మోపెడుఅయ్యిందిపాపం..అందుకే మేము షాపులు నడపలేము , ప్రభుత్వమే నడపాలంటూ మద్యం షాపుల యజమానులు చేతులు ఎత్తేస్తున్నారు.దీనికి రెండు పరిష్కారాలుఉన్నాయి .మొదటిది .రైతులకు మద్దతు ధర లేకపోయినా పరవాలేదు.కానీ మద్యం షాపుల యజమానులకు మాత్రం సరైన మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించి మద్యం రేట్లు పెంచుకుని , మరిన్ని పర్మిట్ రూములు , మరిన్ని బెల్ట్ షాపులు విచ్చలవిడిగా విస్తరించి




అమ్ముకునే వెసులుబాటు ఇవ్వడమే !ఇక రెండవది పదేపదే కూటమి పెద్దలు ఒక మాట చెబుతుంటారు కదా జగన్ కి పాలన చేతకాదు అని ?ఇది గొప్ప అనుభవం ఉన్న బాబు గారి పాలన కదా బాబు గారు అనుభవాన్ని అంతా రంగరించి గతంలో జగన్ చేయలేని మద్యపాన నిషేధాన్ని బాబు గారు చేసి చూపించాలి !రెండవది.. ఎలాగూ బాబు గారు చేయలేరు కాబట్టి మొదటదే ఉత్తమం ఏమో అని అన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవ వేడుకలు

**రాయచోటి నవంబర్ 09 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అంజుమన్ తరఖి ఉర్దూ మరియు సహారా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవ మరియు సారే జహాసే అచ్చా హిందుస్థాన్ హమారా గేయ రచయిత అల్లామా మహమ్మద్ ఇక్బాల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి , ఈ సందర్భంగా విద్యార్థులుచే ఉర్దూ కవితలు గేయాల పోటీ నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బోనమల్ల ఖాదర్ వలీ మరియు రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి వతన్ నిసార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో ఉర్దూ భాష కీలక భూమిక పోషించిందని కవిత్వం సాహిత్యం ప్రసంగాలతో ఇంఖిలాబ్ జిందాబాద్ అనే నినాదం తో ఎంతో మందిని దేశ స్వాతంత్ర సమరంలోకి చేరి ప్రాణాలు సైతం అర్పించేలా ప్రేరేపించిందని తెలిపారు ఉర్దూ కేవలం ముస్లింల భాషా కాదు ఇది భారతదేశంలో పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే ప్రాచుర్యం పొందిందని తెలిపారు పాతఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ రియాజుద్దీన్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఇలాంటి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు సహారా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి షేక్ ఆఫ్తాబ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో రెండో



అధికారిక భాషగా ఉన్న ఉర్దూను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్ర లో చోటు కల్పించాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు అనంతరం ఉర్దూ భాష అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఉర్దూ ఉపాధ్యాయులకు ముఖ్య అతిధులకు సన్మానించారు బహుమతులు పొందిన విద్యార్థులు జూనియర్స్ లో మొదటి బహుమతి,షేక్ అర్షియా జెడ్పి ఉర్దూ హై స్కూల్ కొత్తపల్లి, రెండవ బహుమతి, షేక్ యాసిన్ అలీమాబాద్ జడ్పీ హైస్కూల్, మూడవ బహుమతిగా షేక్ హబీబా జెడ్పీ హైస్కూల్ అలీమాబాద్,సీనియర్స్ మొదటి బహుమతి సయ్యద్ ఆయిషా విద్యా నికేతన్ కాలేజ్, రెండవ బహుమతి షేక్ కరిష్మా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, మూడ వ బహుమతి బుష్రాబాను గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, విద్యార్థులు



గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో అంజుమన్ తరఖి ఉర్దూ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి హాషిమ్, మహమ్మద్ అలీ సదా, ఆరిఫ్, నాసర్ నియాజ్ మన్సూర్ షఫీ సహారా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ కోశాధికారి జిలాన్ బాషా కార్యదర్శి మొగల్ ఇలియాస్ బేగ్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవిష్యత్ సమాజ నిర్మాతలు గైడ్ కెప్టెన్లు

**ధైర్య సాహసాలకు ప్రతీకలు గైడ్ కెప్టెన్లు**
**బాలికల ఎదుగుదలకు ప్రేరణగా నిలవాలి**
**గైడ్ కెప్టెన్ లు రోల్ మోడల్ గా ఎదగాలి**
**గైడ్ కెప్టెన్ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో కేజీబీవీల రాష్ట్ర సంచాలకులు దేవానంద రెడ్డి వెల్లడి**

**రాయచోటి నవంబర్ 09 ప్రజా జ్యోతి** బాలికల ఎదుగుదలకు ప్రేరణగా నిలుస్తున్న గైడ్ కెప్టెన్లు ధైర్య సాహసాలకు ప్రతీకలని, భవిష్యత్ సమాజ నిర్మాతలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల రాష్ట్ర సంచాలకులు డి దేవానంద రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం డైట్ నందు ఈనెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు 7 రోజులపాటు నిర్వహించిన గైడ్ కెప్టెన్ల బేసిక్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆదివారం మధ్యాహ్నం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పాటు దేశభక్తి, సామాజిక సేవా భావాలను పెంపొందించడానికి బాలభటుల ఉద్యమం( స్కౌట్స్ అండ్ గైడ్స్) తోడ్పడుతుందన్నారు. బాలికల్లో సేవాభావం, క్రమశిక్షణ, ధైర్యం, సాహసం వంటి మానవీయ విలువలను పెంపొందించడంలో గైడ్ కెప్టెన్ల పాత్ర ఎనలేనిదన్నారు. వారు కేవలం శిక్షకులు మాత్రమే కాకుండా, బాలికలకు ఆదర్శంగా నిలిచి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్తు సమాజ నిర్మాణంలో గైడ్ కెప్టెన్ల పాత్ర ఎనలేనిదన్నారు. అనంతరం పిటిఎం మండలం కమ్మచెరువు హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని లలిత 10,000




చెల్లించి స్కౌట్ జీవిత సభ్యురాలుగా చేరడం గొప్ప విషయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ తరఫున జాతీయస్థాయిలో పకృతి వైపరీత్యాలపై భువనేశ్వర్ లో 21 రోజులపాటు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న వెంకటరమణ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గైడ్ కెప్టెన్ లు దేవానందరెడ్డిని పూల మాలలతో దృశ్యాలవులతో ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో లీడర్ ఆఫ్ ది కోర్స్ కస్తూరి సుధాకర్ , జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్ , ఆపదమిత్ర నోడల్ ఆఫీసర్ గురునాథరెడ్డి, అడ్వాన్స్ గైడ్ కెప్టెన్లు సుజాత, జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 57 మంది బేసిక్ గైడ్ కెప్టన్లు పాల్గొన్నారు.

## మదనపల్లి లో వెల్లివేరిసిన మత సామరస్యం

**హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో 11 ఏళ్ల నుండి అయ్యప్పస్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం**
**హెల్పింగ్ మైండ్స్ సేవలను కొనియాడిన అయ్యప్పస్వామి భక్తులు**
**సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**అన్నమయ్య జిల్లా నవంబర్ 09 ప్రజా జ్యోతి** ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదాన సేవలు,ఆకలితో ఉన్న వారి కోసం మదనపల్లి,గుర్రంకొండ ప్రాంతాల్లో ఫుడ్ బ్యాంక్ సేవలు,అమ్మాయిల కోసం సానిటరీ ప్యాడ్ బ్యాంక్ సేవలు,క్యాన్సర్ భాదితులకు హెయిర్ డోనేషన్,ఆఖరి చూపు కోసం ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ బాక్స్ వంటి సేవా కార్యక్రమాలతో పలువురికి ఆదర్శంగా సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ గత 11ఏళ్ల కాలం నుండి హిందు, ముస్లిం, క్రిస్టియన్ సోదరుల మత సామరస్యం తో సోదర భావాన్ని పెంపొందిస్తూ పవిత్ర అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్పస్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం జ్ఞానోదయా హై స్కూల్ నందు అయ్యప్పస్వామి భక్తులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో భిక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం మొదలు అయ్యప్ప స్వామి చిత్ర పటానికి పూజ నిర్వహించి, హారతి ఇచ్చి కార్యక్రమంలో పాల్గొన్న




అయ్యప్ప స్వామి భక్తులకు హెల్పింగ్ మైండ్స్ బృందం అన్నదాన వితరణ చేశారు.హెల్పింగ్ మైండ్స్ సేవలు మరువలేనివని సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న హెల్పింగ్ మైండ్స్ బృందాన్ని అయ్యప్పస్వామి భక్తులు కొనియాడారు.హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఆనవాయితీగా ప్రతి ఏటా సోదర భావం తో, మత సామరస్యాన్ని పెంపొందిస్తూ అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం తమ సంస్థ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఖాదర్ ఖాన్,సునీల్, హనీఫ్,సమీర్,కమ్మల ఆనంద్,నవీన్, సాయి దీపక్,రాహుల్,అమీన్,సైన వలి, ఉమర్, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గురు విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములు వారి నివాసగృహం సందర్శించలేకపోవడంతో భక్తుల ఆగ్రహం



**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ఇటీవల కురిసిన వర్షాలకు కూలిన నివాస గృహము సందర్శించకుండా గేటుకు తాళాలు వేసిన సిబ్బంది. తమ ఇంటి దేవుడు జింక కొమ్ముతో తవ్విన బావిలోని నీటినైనా తీసుకెళ్లే భాగ్యం లేకుండా పోయిందంటున్న మహిళ భక్తులు. గుంటూరు జిల్లా నుంచి వచ్చిన మహిళలు వీరబ్రహ్మేంద్రస్వామి చేతితో తవ్విన బావి నీటిని తలపై వేసుకొని పునీతులవుతామంటున్న స్త్రీలు. తిరుపతి నుంచి వచ్చిన బ్రహ్మంగారి భక్తులు యువకులు నివాస గృహం వద్దకు వచ్చి చూసే భాగ్యం లేక నిరాశతో వెనుదురుగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం. అధికారులు చొరవ చూపి యుద్ధ ప్రాతిపదికన బ్రహ్మంగారి నివాస గృహాన్ని పునర్నిర్మించి భక్తులకు సందర్శనార్థం ఉంచాలని కోరుతున్న బ్రహ్మంగారి భక్తులు.

## ఆటోలు,ట్రాక్టర్లో పరిమితి మించి కూలీలు తరలిస్తే చర్యలు తప్పవు..

**వాహనాదారులకి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి..!**
**హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి..!**
**మద్యం తాగి వాహనాలు నడిపితే తప్పదు భారీ మూల్యం..**
**స్థానిక ఎస్సై శ్రీనివాసరావు**



**మర్రిపాడు నవంబర్9 (ప్రజా జ్యోతి న్యూస్)** మండల వ్యాప్తంగా వ్యవసాయ సీజన్ ప్రారంభమైన సందర్భంగా ఆటోలు, ట్రాక్టర్లో పరిమితికి మించి కూలీలను తరలిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకి, ద్విచక్ర వాహనాదారులకు సరైన పత్రాలు, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవని అదేవిధంగా మండల పరిధిలో పలు ట్రాక్టర్ల డ్రైవర్లు ఆటో డ్రైవర్ లు ద్విచక్ర వాహనాలుదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అటువంటి వారిపై నిఘావుంచి వాహనాల నడిపితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా డ్రైవింగ్ లైసెన్స్ లు, హెల్మెంట్ లేకుండా వాహనాల నడిపితే ఎంతటి వారినైనా ఉపేక్షించే లేదని ఆయన

## ఆజాద్ నగర్‌లో కోటి సంతకాల సేకరణకు అపూర్వ స్పందన



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి, నవంబర్ 9** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆజాద్ నగర్, హెూంగార్డ్ కాలనీ, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ నిర్వహించారు.ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడంతో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. కోటి సంతకాల సేకరణ ప్రజల ఐక్యతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పుల్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాజీ ఉపసర్పంచ్ రామయ్య, పవన్, గుర్రప్పతో పాటు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 10న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

**అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**
**అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు.**
**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి, నవంబర్ 09 ప్రజా జ్యోతి** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 10న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు .అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# జిల్లా కేంద్రం అవడంతోనే రాయచోటిలో అభివృద్ధికి అడుగులు

జిల్లా విభజనపై వస్తున్న వార్తలు బాధాకరం అన్నమయ్య జిల్లాను యధాస్థితిగా కొనసాగించాలి

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్వీరం చేయడానికి కూటమి కుట్ర

సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం

లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల,కాకులవరం గ్రామాల ప్రజలు , వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకుల తో జరిగిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 09 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రం అవడంతోనే రాయచోటిలో అభివృద్ధికి అడుగులుపడ్డాయని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆదివారం లక్కిరెడ్డిపల్లె మండలం లోని మద్దిరేవుల,కాకలవరం గ్రామాల ప్రజలు,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి,ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులతో కలసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పేరుతో ప్రజా ఆస్తులను దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వనరులు, భూములు, మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వానివే నని,లాభం మాత్రం ప్రైవేటుకు ఇదెక్కడి నీతినిబంధన? అని ఆయన ప్రశ్నించారు. ప్రతి పేద కుటుంబానికి వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఇప్పుడు బినామీల హస్తాల్లోకి జారే ప్రమాదంలో ఉన్నాయన్నారు. పిపిపి విధానం పేరుతో మెడికల్ విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇది సాధారణ విద్యార్థులకు వైద్య విద్యను పూర్తిగా దూరం చేసే నిర్ణయంగా పేర్కొన్నారు. రాయచోటి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి రాయచోటి అభివృద్ధి పనులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టిందని శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. వైఎస్సార్ సీపీ పాలనలో రాయచోటిని శాశ్వత అభివృద్ధి దిశగా తీసుకెళ్లే అనేక కీలక ప్రాజెక్టులు చేపట్టామని ఆయన తెలిపారు. రాయచోటిలో ఆధునిక బస్ స్టాండ్, వంద పడకల ఆసుపత్రి, జిల్లా కేంద్రం ఏర్పాటు వంటి పనులు పూర్తి చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలను అందించామని గుర్తుచేశారు. రాయచోటిని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే శాశ్వత ప్రణాళికను అమలు చేసిన సమయంలో, మదనపల్లెను మరో జిల్లాకేంద్రంగా చేయాలన్న యత్నం రాయచోటి అభివృద్ధికి ఆటంకం కలిగించే కుట్ర అని శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. వంద కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి టెండర్లు పిలిచినా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పక్కన పెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, రాయచోటికి కేంద్రీయ విద్యాలయం, పి.జి. కేంద్రం లమంజూరుకు అన్నీ సిద్ధంగా చేసినా, కూటమి ప్రభుత్వం వాటి మంజూరులో నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. ప్రజలకు న్యాయం చేయాలంటే రాయచోటి అభివృద్ధి ప్రాజెక్టులను వెంటనే పునరుద్ధరించి, ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను మరచిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మాయమాటలతో ప్రజలను కూటమిపార్టీలు మభ్య పెట్టారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, వాగ్దానాలు విస్మరించార న్నారు. జగన్ హయాంలో ప్రజల జీవితాలను తాకిన సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు. రైతుల కష్టాలను, బాధలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత గల కూటమి ప్రభుత్వం రైతుల బాధలను, కష్టాలను పట్టించు కోవడం లేదన్నారు. ఎన్నికల హామీ మేరకు రైతు భరోసాను అందించడం లేదన్నారు. మొదటి ఏడాది రైతు భరోసాను ఎగుర కొట్టారన్నారు.టమాట, కర్బుజా, దోస తదితర ఏ పంటలకూ గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టాలను మూటకట్టుకుంటు న్నారన్నారు. జగన్ హయాంలో ఉచిత పంటల బీమా పథకంఅమలు లో ఉంటే ఆ పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. ఇప్పుడు రైతులు ప్రీమియాన్ని చెల్లించాల్సిన పరిస్థితులును తీసుకువచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ఇన్ ఫుట్ సబ్సిడీ కూడా పెద్ద మొత్తం లో అందిందని ఆయన గుర్తు చేశారు. కూటమి పాలనలో అన్ని వర్గాలకు ఇబ్బందులే: రమేష్ కుమార్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కంపెనీలకు అప్పచెప్పుచుండ డంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కలలు కన్న రోగులకు నాణ్యమైన ఉచితవైద్యం అందదేమోనని వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రులలో కంటి వెలుగు పథకం క్రింద ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కళ్ళద్దాల పంపిణీ కి కూటమి ప్రభుత్వం మంగళంపాడిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలును వైద్యశాఖతో పాటు ఇతర శాఖలలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులును తొలగిస్తున్నారన్నారు .మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కుట్రలను ప్రజలందరూ తిప్పికొట్టాలన్నారు. సూపర్ సిక్స్ పచ్చి మోసమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేంద్రారెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు వెంకట్రామిరెడ్డి, నరసింహ రాజు,సత్యం రాజు, మాజీ డీలర్ రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, కోటిరెడ్డి, గంగిరెడ్డి, రఘు, సుబ్బరాయుడు, గంగయ్య, దిలీప్ రాజు, తుమ్మల హరినాథ, కృష్ణయ్య, వెంకటరమణ, వాసుదేవుడు, భాస్కర, శ్రీనివాసులు, కృష్ణయ్య, జాలా ప్రభుకుమార్, రామకృష్ణయ్య, రెడ్డి పోగు రమణయ్య, నాగేశ్వర, ఆనంద్, శివ నారాయణ, వీర నాగయ్య, ఆంజనేయులు, సుధాకర్, కేశవ, ప్రభుదాస్, చిన్నప్ప, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బరితెగించిన రేషన్ మాఫియా పోలీసులనే చంపేందుకు వెనుకాడని స్మగ్లర్లు



**నవంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రామేశ్వరం రేషన్ షాప్ నుంచి అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా అడ్డుకున్న స్పెషల్ పార్టీ పోలీసులు. వాహనాన్ని వెంబడించి సాయిబాబా గుడి వద్ద పట్టుకున్న పోలీసులు బ్లు కోట్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే లోపు బియ్యం అక్రమంగా తరలిస్తున్న అతని కుమారుడు అక్కడికి చేరుకున్నాడు. వాహనం పక్కన పెడతానన్న సాకుతో పోలీసులపై ఎక్కించబోయాడు. త్రుటిలో పోలీసులు తప్పించుకోవడంతో వాహనం తీసుకుని వెళ్ళిపోయాడు. ఆ స్మగ్లర్ కోసం ప్రొద్దుటూరు పోలీసులు గాలిస్తున్నట్లు తెలిపారు. శనివారం రాత్రి నుంచి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. వాహనంతో సహా పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పడి వెతుకుతున్నారు. పోలీసు ఉన్నత అధికారులు ఈ ఘటనను సీరియస్గా తీసుకుని స్మగ్లర్లను పట్టుకోవాలని డిఎస్పీకి ఆదేశాలు ఇచ్చారు. త్వరలోనే నిందితుని పట్టుకుంటామని వన్టౌన్ సిఐ తిమ్మారెడ్డి తెలిపారు

## తుగ్గలి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

సీఐ పులి శేఖర్ గౌడ్



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే కఠిన చర్యలు తప్పవని పత్తికొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి శేఖర్ గౌడ్ హెచ్చరించారు. తుగ్గలి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు.రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులు, అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సమాజంలో మంచి నడవడికతో ఉండాలని సూచించారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు నిఘా ఉంటుందన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేదిలేదని సీఐ పులి శేఖర్ గౌడ్ హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ లో తుగ్గలి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పర్యాటకులకు గ్రీన్ సిగ్నల్: సూర్యలంక బీచ్‌లో ఉన్నత భద్రత ఎస్పీ




**బాపట్ల నవంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సూర్యలంక సముద్రతీరంలో ప్రజల భద్రత కోసం అన్ని రక్షణ చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. తుఫాన్ ప్రభావంతో ఏర్పడిన ప్రమాదకర పరిస్థితులను బట్టి కొన్ని రోజులుగా నిషేధిత ప్రాంతంగా మార్చిన సూర్యలంకను శనివారం నుంచి సందర్శకులకు అనుమతిస్తున్నారు. ఎస్పీ తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, వాచ్ టవర్లు, డ్రోన్ నిఘా, సీసీ కెమెరాలు, గజ ఈతగాళ్ల గస్తీ, మెరైన్ పోలీస్ పడవలు వంటి వ్యవస్థలను పర్యవేక్షించారు. తీర ప్రాంతంలో మద్యం సేవించి తిరిగినా, సముద్రంలో లోతుకు వెళ్ళినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సుపరిచిత ప్రాంతాల్లోనే పుణ్యస్నానాలు ఆచరించాలని, చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, పోలీసుల సూచనలు పాటించాలని దర్శనార్థులకు సూచించారు. సురక్షితంగా, ఆనందంగా తిరిగి గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి .



**రాయచోటి నవంబర్ 09 ప్రజా జ్యోతి** రాయచోటి ఎన్జీవో హోం నందు ఉదయం 10 గంటలకు అన్నమయ్య జిల్లా ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం జిల్లా అధ్యక్షులు శ్రీ బి వెంకటరమణ గారి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిఎ ప్రకటించినందులకు కృతజ్ఞతలు తెలిపిరి.సంఘ రాయచోటి తాలూకా అధ్యక్షులు శ్రీ చెంగల్ రెడ్డిగారు మాట్లాడుతూ సంఘ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటు పడవలసినదిగా విజ్ఞప్తి చేసిరి. సంఘ రాయచోటి తాలుకా సెక్రటరీ శ్రీ ఈశ్వరయ్య గారు సంఘం యొక్క ఆర్థిక విషయాలను తెలియజేసిరి. సంఘ సీనియర్ నాయకులు శ్రీ విశ్వనాథరెడ్డి గారు సంఘం చేపట్టవలసిన కార్యక్రమాలు తెలియజేసిరి.తదుపరి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్రసెక్రటరీ శ్రీ పి చిన్న రెడ్డెన్న గారు డిఎ మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుతానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ , అలాగే విశ్రాంత ఉద్యోగులకు రావలసిన పి.ఎఫ్, కమ్యూటేషన్ గ్రాట్యుటీ , ఎన్ కాష్ మెంట్ ఆఫ్ ఎర్న్ లీవ్ వంటివి సకాలంలో మంజూరుచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరిరి. విశ్రాంత ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సంఘం యొక్క బాధ్యత అని తెలియజేసిరి. వెంటనే పి.ఆర్.సి ని ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిరి.ఈ సమావేశము శ్రీ గుడిబండ శ్రీనివాసులు గారి వందన సమర్పణతో ముగిసినది.ఈ సమావేశానికి శ్రీ రఘునాథ రెడ్డి గారు , శ్రీ రామయ్య గారు , శ్రీ రామమోహన్ రెడ్డి గారు , శ్రీ ఆరిఫ్ గారు , శ్రీ అల్లా బకష్ గారు, శ్రీ రామచంద్రయ్యగారు తదితరులు హజరైనారు.

## రాయచోటిలో ఘనంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సర్వసభ్యసమావేశం


విద్యా మార్పుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

డా. మదన మోహన్ రెడ్డి





**రాయచోటి, నవంబర్ 9 ప్రజా జ్యోతి** రాయచోటి అర్చన విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదివారం నాడు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కె.జి.బి.వి పాఠశాలల డైరెక్టర్ దేవనాథ రెడ్డి గారిని, అర్చన విద్యాసంస్థల అధినేత మరియు ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రసంగించిన డా. మదన మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యారంగం దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి. విద్యే సమాజ మార్పుకు మూలాధారం. ఈ మార్పును నడిపించే అసలైన శక్తి ఉపాధ్యాయులదే. నాణ్యమైన విద్య అందించడమే ఉపాధ్యాయుల ప్రధాన ధ్యేయం కావాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అన్న తేడా లేకుండా అందరూ విద్యా ప్రమాణాల పెంపుకే కృషి చేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యార్థుల్లో నైతిక విలువల పెంపు, సాంకేతిక ఆధారిత బోధన అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు

## అన్నమయ్య జిల్లాకు 12న సీఎం చంద్రబాబు నాయుడు రాక



**రాయచోటి నవంబర్ 09 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాకు ఈ నెల 12వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రావచ్చని సమాచారం. గత నెల 29న పేదల గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొనడానికి సీఎం చిన్నమండెంకు రావాల్సి ఉన్నా, అప్పటి భారీ వర్షాల కారణంగా పర్యటన వాయిదా పడింది. తాజాగా 12న పర్యటనకు సంబంధించిన సమాచారం జిల్లా అధికారులకు చేరిందని తెలుస్తోంది. అయితే అధికారిక షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. ఈ సందర్భంగా కడప బెంగళూరు జాతీయ రహదారి పక్కన దేవపట్ల క్రాస్ వద్ద హెలిపాడ్ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## కార్తీక మాసం సందర్భంగా బుగ్గ మల్లేశ్వర ఆలయంలో విశేష పూజలు




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి, నవంబర్ 9 న్యూస్.** చింతకొమ్మదిన్నె మండలంలోని బుగ్గ అగ్రహారం గ్రామంలో బుగ్గ వంక నదీ తీరాన వెలసిన ప్రసిద్ధ బుగ్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నేడు విశేష పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లె కోలాట బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశారు. రాత్రి హరికథ కాలక్షేపం కూడా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. భక్తులందరూ బుగ్గ శివాలయాన్ని సందర్శించి శ్రీ మల్లేశ్వర స్వామి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. అయితే, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా బుగ్గ వంక ప్రధాన కాలువలో నీటి ప్రవాహం ప్రమాదకరంగా ఉందని, భక్తులు ఆ ప్రాంతంలో సాహసాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ హెచ్చరించింది.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రామాపురం నవంబర్ 09 ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పోలూరు సురేష్ నాయుడు గారి భార్య పోలూరు శివకల పుట్టిన రోజు సందర్భంగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాత పోలూరు సురేష్ నాయుడు గారు మాట్లాడుతూ ఈ రోజు నా భార్య పోలూరు శివకల పుట్టిన రోజు సందర్భంగా నా వంతుగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి,కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,దాత కుటుంబ సభ్యులు,ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందెం రాయుళ్ల అరెస్టు...

**వరికుంటపాడు నవంబర్ 9(ప్రజా జ్యోతి న్యూస్)** కోడిపందేలు ఆడుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన ఆదివారం వరుకుంటపాడు పోలీసస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో ఇరువురు గ్రామపంచాయతీ కోటవర్ధన పల్లి సమీపంలో ముళ్ళ చెట్లల్లో పలువురు కోడి పందేలు ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఐదు మందిని అదుపులోకి తీసుకోని వారి వద్ద నుంచి 3 పందెం కోళ్ల 5 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్రవాహనాలు, రూ.5000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.









# మహేశ్ బాబు కంటే ముందే ప్రియాంకా చోప్రా లుక్.. ఎస్ఎస్ఎంబీ 29పై మరో క్రేజీ టాక్..!

మహేశ్ బాబు గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంబోలో రాబోతున్న గ్లోబ్ ట్రోటర్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్విరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన పృథ్విరాజ్ సుకుమారన్ కుంభ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. జక్కన్న టీం రామోజీఫిలింసిటీలో ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిలింసిటీలో నవంబర్ 15న సాయంత్రం 6 గంటల నుంచి గ్రాండ్ ఈవెంట్ షురూ కానుంది. ఈ నేపథ్యంలో టైటిల్ ఏమై ఉంటుంది.. మహేశ్ బాబు లుక్ ఎలా ఉండబోతుంది.. ఇంతకీ హీరో పాత్ర పేరేంటి..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు. తాజా సమాచారం ప్రకారం టైటిల్ లాంచ్ ఈవెంట్‌లో టైటిల్‌తోపాటే మహేశ్ బాబు పోస్టర్ కూడా బయటకు రాబోతుందట.

**నవంబర్ 11న ప్రియాంకా చోప్రా పోస్టర్..!**

అయితే ఈ రెండింటి కంటే ముందే హీరోయిన్ ప్రియాంకా చోప్రా లుక్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని జోరుగా టాక్ నడుస్తోంది. తాజా కథనాల ప్రకారం నవంబర్ 11న ప్రియాంకా చోప్రా పోస్టర్, పాత్ర పేరు లాంచ్ చేయబోతుందట జక్కన్న టీం. ఈ క్రేజీ వార్తపై అధికారిక ప్రకటన ఏం రాకున్నా రాజమౌళి సరికొత్త స్ట్రాటజీతో ముందుకెళ్తున్నాడా..? అంటూ చర్చ నడుస్తోంది. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# జయ కృష్ణ సినిమా.. నిర్మాత, దర్శకుడు ఎవరంటే..




ఘట్టమనేని కుటుంబం నుంచి మరో నటుడు చిత్రపరిశ్రమలోకి వస్తున్నారు. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, దివంగత రమేష్ బాబు కుమారుడు జయ కృష్ణ ఘట్టమనేని గ్రాండ్ లాంచ్ కానున్నారు. తన బాబాయి మహేష్ బాబు ఆశీస్సులతో తొలి సినిమాకు సిద్ధం అవుతున్నాడు. ఆర్ఎక్స్ 100, మంగళవరం చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్‌తో అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. గతంలో సూపర్ స్టార్ కృష్ణతో కల్ట్ బ్లాక్‌బస్టర్ అగ్ని పర్వతం చిత్రాన్ని నిర్మించి, తరువాత రాజకుమారుడుతో ప్రిన్స్ మహేష్ బాబును తెలుగు సినిమాకు పరిచయం చేసిన అశ్విని దత్, ఇప్పుడు ఘట్టమనేని నుంచి మరో వారసుడిని వెండితెరకు పరిచయం చేస్తున్నారు. అజయ్ భూపతితో కలిసి మూడవ తరం స్టార్ జయ కృష్ణ ఘట్టమనేనితో ఒక మంచి ప్రేమకథను అశ్విని దత్ నిర్మిస్తున్నారు. జయ కృష్ణ ఇప్పటికే నటనతో పాటు ఫైట్స్, డ్యాన్స్ వంటి ఇతర నైపుణ్యాలలో శిక్షణ పొందాడు. ఈ ప్రాజెక్ట్ ఇదే నెలలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. టైటిల్ వంటి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. తెలుగు సినిమాలో ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఒక ప్రేమకథను ఈ మూవీలో చూపించనున్నట్లు తెలుస్తోంది. జయ కృష్ణ తండ్రి రమేశ్ బాబు అనారోగ్యం కారణంగా 2022లో కన్నుమూశారు. దీంతో ఆయన కుమారుడి కెరీర్‌ను చూడాల్సిన బాధ్యత మహేష్ బాబు మీద ఉంది.



# మార్ఫింగ్ ఫోటోలపై మండిపడ్డ అనుపమ పరమేశ్వరన్ .. నెటిజన్ల ప్రశంసల వర్షం

టీనేజ్‌లోనే హీరోయిన్‌గా సినిమాల్లో అడుగుపెట్టి తన సహజమైన అందం, అమాయకమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ మరోసారి చర్చకు కారణమైంది. 'ప్రేమమ్'తో గుర్తింపు తెచ్చుకున్న ఆమె, తెలుగులో 'అ ఆ', 'శతమానం భవతి', 'హలో గురు ప్రేమ కోసమే', 'రాక్షసుడు', 'కార్తికేయ 2' వంటి హిట్ సినిమాల ద్వారా మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో ప్రముఖుల పేర్లతో ఫేక్ అకౌంట్లు సృష్టించి మోసాలు, దుష్ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ జాబితాలో అనుపమ కూడా చేరింది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పేరుతో ఒక నకిలీ అకౌంట్ సృష్టించి, మార్ఫింగ్ ఫోటోలు షేర్ చేస్తూ, ఆమె స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను ట్యాగ్ చేస్తూ అసభ్యకర కంటెంట్ పోస్టు చేయడం కలకలం రేపింది. దీనిపై స్పందించిన అనుపమ, కేరళ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణలో ఆ అకౌంట్ వెనుక తమిళనాడుకు చెందిన 20 ఏళ్ల యువతి ఉన్నట్లు బయటపడింది. ఈ విషయాన్ని స్వయంగా అనుపమ ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడించింది. "కొన్ని రోజుల క్రితం నా పేరుతో మార్ఫింగ్ ఫోటోలు, తప్పుడు సమాచారం షేర్ చేస్తున్న ఒక అకౌంట్ కనిపించింది. అదే వ్యక్తి అనేక ఫేక్ అకౌంట్లు సృష్టించి నా మీద ద్వేష ప్రచారం చేసింది. సైబర్ పోలీసుల దర్యాప్తులో ఆమె తమిళనాడుకు చెందిన యువతి అని తెలిసింది. ఆమె వయసును దృష్టిలో ఉంచుకుని, నేను ఆమె గుర్తింపును బయటపెట్టను. కానీ చట్టపరమైన చర్యలు మాత్రం కొనసాగుతాయి. సెలబ్రిటీలకు కూడా సాధారణ పౌరుల్లాగే హక్కులు ఉన్నాయి. ఆన్‌లైన్ వేధింపులు శిక్షార్హ నేరం," అని అనుపమ పేర్కొంది. ఆమె ఈ హ్యూమన్ గెస్టర్‌పై నెటిజన్లు, అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. "అనుపమ చూపించిన సహనం, దయ అద్భుతం", "ఆమె నిజంగా ఒక క్లాస్ యాక్టర్ మాత్రమే కాదు, క్లాస్ హ్యూమన్ కూడా" అంటూ సోషల్ మీడియాలో అభినందనల వెల్లువ ఊరేస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే, అనుపమ తాజాగా 'బైసన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతకుముందు 'పరదా', 'కిష్కింధపురి' చిత్రాల్లో నటించి నటిగా తన వైవిధ్యాన్ని నిరూపించుకుంది. పాత్రల్లో నైపుణ్యం, స్క్రీన్ ప్రెజెన్స్, స్వచ్ఛమైన వ్యక్తిత్వం అన్నీ కలగలిపిన అనుపమ, సౌత్ సినీ ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా తన స్థానం మరింత బలపరుచుకుంటోంది.




# సుధీర్ బాబు కొత్త సినిమా వసూళ్లు ఎంత?

తెలుగులో ఈ వీకెండ్ చాలా సినిమాలు రిలీజయ్యాయి. రష్మిక 'గర్ల్‌ఫ్రెండ్'తో పాటు ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో, ప్రేమిస్తున్నా చిత్రాలతో పాటు ఆర్యన్, డీయస్ ఈరే లాంటి డబ్బింగ్ చిత్రాలు థియేటర్లలోకి వచ్చాయి. వీటన్నింటికి పాజిటివ్ టాక్ వచ్చింది. వీటితోనే రిలీజైన సుధీర్ బాబు 'జటాధర'కు మాత్రం తొలి షో నుంచే తెలుగు రాష్ట్రాల్లో నెగటివ్ టాక్ వచ్చింది. కానీ ఈ సినిమా కలెక్షన్స్ మాత్రం షాకింగ్ అనిపిస్తున్నాయి. ఈ వారాంతం రిలీజైన సినిమాల్లో గర్ల్ ఫ్రెండ్, ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ చిత్రాలు ఉన్నంతలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. జనాలు థియేటర్లకు వస్తున్నారు గానీ వీటికి చెప్పుకోదగ్గ వసూళ్లు రావట్లేదా అనిపిస్తుంది. ఎందుకంటే మేకర్స్ వైపు నుంచి ఎలాంటి పోస్టర్స్ బయటకు రాలేదు. మరోవైపు తెలుగు-హిందీలో రిలీజైన 'జటాధర' టీమ్ మాత్రం కలెక్షన్స్ పోస్టర్స్ రిలీజ్ చేస్తున్నారు. తొలిరోజు రూ.1.47 కోట్ల గ్రాస్ సాధించగా.. రెండు రోజులకు కలిపి రూ.2.91 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు అధికారికంగా ప్రకటించారు. పాజిటివ్ టాక్ ఏ మాత్రం రాని 'జటాధర'కు ఈ రేంజు వసూళ్లు రావడం అంటే ఓ రకంగా షాకింగ్ అని చెప్పొచ్చు. వీకెండ్ పూర్తయ్యేసరికి మరి ఏ మూవీ రేసులో ముందు ఉంటుందో చూడాలి? 'జటాధర' విషయానికొస్తే.. రుద్రారం అనే ఊరిలోని ఓ ఇంట్లో దాచిన లంకె బిందెలకు ఓ ధన పిశాచి (సోనాక్షి సిన్హా) కాపలా ఉంటుంది. ఓసారి బంధనానికి విఘాతం కలిగి ధనపిశాచి రక్తాన్ని మరుగుతుంది. దీంతో ఊరంతా ఖాళీ అయిపోతుంది.. మరోవైపు శివ(సుధీర్ బాబు) అనే ఘోస్ట్ హంటర్.. సైంటిఫిక్‌గా దెయ్యాలు లేవని నిరూపిస్తూ ఉంటాడు. శివకు తరుచుగా ఓ బాబుని అతడి తల్లి చంపుతున్నట్లు పీడకల వస్తూ ఉంటుంది. ఈ పీడకలకు, ధనపిశాచికి, శివకు మధ్య సంబంధమేంటి? అనేది మిగతా స్టోరీ.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com